ఆంధ్రపత్రికలో
ప్రతి ఆదివారము
ప్రచురించుచున్న
మహాభారతము
తప్పక చదవండి!
మీ కాపీలకోసం త్వరపడండి!

Regd. No M. 1112

సంపుటం 48 సంచిక 77

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 17-6-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
స్త్రీల సౌందర్యాతిశయమునకు వలయు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.

స్వశక్తితో పైకివాలనిచూసే దేశాలకే అమెరికా సహాయం

కమ్యూనిజం శరణ్యమన్న భయంతో ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించే దేశాలకు తోడ్పడబోమని కెనెడీ

తామిచ్చిన సహాయం సద్వినియోగం చేస్తున్న భారత ప్రభుత్వానికి అధ్యక్షుని అభినందన

వాషింగ్టన్, జూన్ 17: అమెరికా సహాయం చెయ్యకపోతే కమ్యూనిజంకు గురికాగలవని ఉద్దేశించే ప్రజాస్వామ్యం అన్నది ఏ దేశానా లేని దేశాలకు ఊతం ఇవ్వడంకాక స్వశక్తిపై నిలవగలిగేందుకు ప్రయత్నించే బడుగుదేశాలకు సహాయంగా వుండడమే అమెరికా విదేశ సహాయ కార్యక్రమం లక్ష్యం కావాలని అధ్యక్షుడు శ్రీ కెనెడీ నిన్న సుస్పష్టం చేశారు.

లోగడ విదేశీ సహాయం పేరిట అమెరికా ప్రజల సొమ్ము చాలా దుర్వినియోగం చేసినారని ఆయన విమర్శించారు కూడా.

అయితే దుర్వినియోగం జరిగిన సందర్భం ఒక్కటే వుంటే నిధి సద్వినియోగమైన సందర్భాలు వందలసంఖ్యలో వున్నవని కూడా ఆయన చెప్పారు.

కొన్ని రాజ్యాలు పైనిక సంపత్తిని పెంపొందించుకొని వున్నందుకంటె దారిద్ర్యం, అసంతృప్తి వ్యాపించి వున్నందువల్ల ప్రపంచం మొత్తంపై స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ముప్పువాటిల్లివచ్చునన్నారు.

అంతర్జాతీయ ఆర్థిక భద్రతాశాఖ దయ మహాసభలో ఆయన ప్రసంగిస్తూ 1962 కు తాను రూపొందించిన విదేశీ సహాయకార్యక్రమాన్ని యథాతథంగా ఆమోదించవలసిందని కాంగ్రెస్‌కు, ప్రజకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ కెనెడీ ఇంకా యిలా పేర్కొన్నారు:

"తమకుతాము సహాయం చేసుకొని దేశాలకు అదేపనిగా సహాయంచెస్తూ వుండజాలము. అటువంటివారు ఎప్పుడూ మీరు సహాయం చెయ్యకపోతే కమ్యూనిజమే శరణ్యమంటూ వుంటారు. విద్య, పరిపాలన, పాంఘిక, న్యాయనిర్వహణ రంగాలలో తమకు తోడుగా అభివృద్ధి సాధించుకోలేనివారికి మన మెంతో సహాయం చేసినా బూడిదలోపోసిన పన్నీరే అవుతుంది.

"సత్ఫలితాలు సాధించడం మన ఆశయం. ఈ దేశాలు స్వశక్తిపై నిలబడేటట్లు చెయ్యడం మన లక్ష్యం.

"బడుగుదేశాల అభివృద్ధి పథకాలకు, దీర్ఘకాలిక ప్రణాళికలకు సహాయం చెయ్యడం నా పథకం ముఖ్యోద్దేశమై వున్నది.

"విదేశం అవసరాలకు బట్టి ఆర్థికానికి సహాయం నిర్ణయించడం అమెరికా అభిమతం కావాలి.

"తమ శక్తి స్తోమతలు, ఆత్మగౌరవం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సాధించుకోడానికి, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోడానికి సమ్మతిస్తున్న, కృషిచేస్తున్న దేశాలకు సహాయం చెయ్యడమే మనం ప్రధానంగా పెట్టుకోవాలి.

సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ చెబుతున్న "విశ్వ చక్రోద్యమాలు" గురించి శ్రీ కెనెడీ ప్రస్తావించి బి-58 విమానాలతో వాటిని ఎదిరించలేమని, సైనిక హామీలతో, శౌర్యంతో ప్రతిఘటించలేమని అన్నారు.

భారత్‌లో అమెరికానిధుల సద్వినియోగం

"లావోస్‌లో అమెరికా నిధులు సవ్యంగా వినియోగంలేక పోయినా అమెరికా సహాయమే కాకుంటే అనేక ఇతర దేశాలు కమ్యూనిస్టుల పరమయ్యే పనిఅంటూ శ్రీ కెనెడీ ఈసందర్భంలో భారత్‌ను ఉదహరించారు.

లావోస్‌లో నిధులు సద్వినియోగం కాకపోవచ్చు. అలాగే మరికొన్ని సందర్భాలు ఉండవచ్చు. కాని మనంసహాయం చేసి ఉండకపోతే కమ్యూనిస్టులపాలబడి ఉండే ఇతర దేశాల ఉదాహరణలు నేను చూపగలను. మనం సహాయ కార్యక్రమాన్ని మొత్తంగా చూడాలి. భారత్‌లో అమెరికా మాజీ రాయబారి అయిన శ్రీ బంకర్‌ను నిన్న కలుసుకున్నాను. అమెరికాసహాయం భారత్‌లో అంతగా మరే దేశంలోనూ సద్వినియోగం కావటంలేదని ఆయన అన్నారు. మన సహాయం వృథా అవుతున్న సందర్భాలు చూపవచ్చు. కాని గత పదేళ్ళుగా మన సహాయమే లేకుంటే ఎప్పుడో కూలిపోయి ఉండే దేశాలు అనేకం ఉన్నాయి. ఇటీవల నేను పశ్చిమ యూరప్‌లో చేసిన పర్యటన ఈ సత్యాన్ని సూచిస్తున్నది. పొరపాట్లను గురించి మాట్లాడేటప్పుడు విజయాలను గురించి కూడ మాట్లాడాలి. మనం పశ్చిమ యూరప్‌లో విజయం సాధించాం. మరికొన్ని ఉదాహరణలు కూడ ఉన్నాయి."

"భారత్‌లో మన ప్రయత్నాలు, పాకిస్థాన్‌లో చేస్తున్న ప్రయత్నాలూ చాల ఆశాజనకంగా ఉన్నాయి. మధ్య ప్రాచ్య, ఆసియా, ఆగ్నేయ ఆఫ్రికా మున్నగు దేశాలకు గనుక మనం సహాయపడకుంటే అవి ఎప్పుడో పడిపోయేవి" అని శ్రీ కెనెడీ అన్నారు.

దీర్ఘకాలిక ఆర్థిక సహాయానికి తాను సూచించిన ప్రతిపాదనను ఆమోదించాల్సిందని, ఈమొత్తాన్ని ఏ సంవత్సరానికా సంవత్సరం కోరకుండా అనేక సంవత్సరాలపై పద్దులపైనని శ్రీ కెనెడీ అభ్యర్థించారు.

మాస్కోలో ఆహారమంత్రి శ్రీ పాటిల్ క్రెమ్లిన్ ఆయుధాగారాన్ని సందర్శిస్తున్నప్పటి చిత్రం.

అమరావతి నిర్వాసితులకు అన్ని విధాల సహాయం

కేరళ ప్రభుత్వం హామీ: గోపాలన్‌పై కేసు రద్దు: దీక్ష విరమించాలని విజ్ఞప్తి

మంత్రి చాకోతో కమ్యూనిస్టు నాయకుల చర్చలు

త్రివేంద్రం, జూన్ 17: ఏ ప్రాంతంనుంచివచ్చిన వారైనప్పటికీ, నిర్వాసుల స్థితిగతులను బాగుపరచటానికి జరిగే సూచనలను పూర్తిగా పరిశీలించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమేనని కేరళ ప్రభుత్వం నిన్న సాయంత్రం ఒక పత్రికా ప్రకటన చేస్తూ హామీ ఇచ్చింది.

శ్రీ గోపాలన్‌పై ఆరోపించిన అభియోగాన్ని (ఆత్మహత్యా ప్రయత్నం) నడిపించాలని ప్రభుత్వం ఉద్దేశించటంలేదనీ, ఆ అభియోగాన్ని ఉపసంహరించటానికి చర్యలు తీసుకొనవలసినదిగా ప్రభుత్వం ఆదేశించిందనీ యీ పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

తమ నివాసస్థలాలనుంచి తొలగించబడిన వ్యక్తులకు ప్రభుత్వం యివ్వదలచిన సహాయపథకాలన్నీ యీ పత్రికా ప్రకటన వివరించింది. పైన వివరించిన విషయాలను పురస్కరించుకొని శ్రీ గోపాలన్ తమ నిరాహారదీక్షను విరమిస్తారనే ప్రభుత్వం ఆశిస్తున్నదని యీ ప్రకటనలో ఉంది.

ఇవివరలో పేర్కొన్నట్లు యీ నిర్వాసులందరికీ రొక్కపూర్వకమైన గ్రాంట్లు, ఉచితంగా ఆహారము (రేషన్లు), వాహనాలు, తదితరగృహనిర్మాణపరికరాలు ఉచితవైద్య సౌకర్యాలు, యీ మొదలైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించింది. పైగా యీ నిర్వాసులో దృఢకాయులకు అందరికీ పని చూపించాలని గూడా ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. తమకు కేటాయించినస్థలాల్లో స్కూళ్ళు కట్టుకు సేవరకు ఈ నిర్వాసులు అమరావతిపద్దగల పాకలలో యింకా కొంతకాలంపాటు ఉండటానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. వారికి ఉచితంగా ఆహారాన్నిగూడ సప్లయి చేస్తూనే ఉంటుంది. అని ప్రభుత్వప్రకటన తెలియజేసింది.

చాకోతో నాయకుల చర్చలు

ఈ నిర్వాసుల సమస్యపై కొట్టాయంలో కేరళ ఆంతరంగికశాఖ మంత్రి శ్రీ పి. టి. చాకోతో రాష్ట్రశాసనసభ్య ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్, కేరళ కర్షక సంఘం నాయకులు చర్చలు జరుపుతున్నారు.

కమ్యూనిస్టు నాయకులతో పాటు సర్వోదయ నాయకుడు శ్రీ కేలప్పన్, పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జార్జి థామస్ కొట్టుకపల్లి ప్రభృతులుగూడా యీ చర్చల్లో పాల్గొన్నారు. ఈసంభాషణలు నిన్న మధ్యాహ్నం నుంచి జరుగుతున్నప్పటికీ రాత్రి 12 గంటలవరకు అందరికీ అంగీకార యోగ్యమైన పరిష్కారమేదీ కుదురలేదని భావిస్తున్నారు.

గోపాలన్‌కుస్వల్పంగాజ్వరం

కొట్టాయం, జూన్ 16: పదహారోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ గోపాలన్‌కు నేటి మధ్యాహ్నం స్వల్పంగా జ్వరం తగిలింది. ఆయన పరిస్థితి యీఉదయం మరికొంత క్షీణించినట్లు తెలియవచ్చింది. రక్తంలో పంచదార భాగం పెరిగినట్లు పరీక్షించటంవల్ల ఆయనకు ఒకసారి మూర్ఛవచ్చిందనీ, యింకోసారి రెండు నిముషాలసేపు స్పృహలేకుండా పడిపోయారనీ శ్రీ గోపాలన్‌కు చికిత్స చేస్తున్న వైద్యుడు తెలియజేశారు.

గోపాలన్‌కు సందా లేఖ

ఇదిలా ఉండగా కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నుంచి శ్రీ గోపాలన్‌కు ఒకలేఖవచ్చింది.

ఈ విషయమై కేరళ ప్రభుత్వానికి ఏదైనా సలహా యివ్వటానికి కేంద్రానికి సావకాశం లేకుండా ఉన్నదని శ్రీ నందా సూచించినట్లు తెలుస్తున్నది.

బాయీ సాబ్

"ఏమిటీ తంతు? మీ శ్రీమతి ఏం చేస్తున్నారనేనా నీవనేది? కొత్త నవలా రాజాన్ని పారాయణం చేస్తున్నారు!"

జెక్ ఆరోపణ: అమెరికా ఖండన

వాషింగ్టన్, జూన్ 16: బిక్కరాజ్య సమితిపద్ద పనిచేస్తున్న ఒక ఉన్నతోద్యోగి అధికారిని తమ గూఢచారిగా త్రిప్పుకోవాలని అమెరికా ప్రయత్నించినట్లు జెకోస్లవాకియా చేసిన ఆరోపణను విదేశాంగశాఖ ఖండించింది.

ఆంతరంగిక వ్యవహారాల శాఖ పైముఖ్యమంత్రి ఆధ్వర్యం

శ్రీ మందులకు స్థానిక పరిపాలన: పల్లంరాజు శాఖలు 5 గురి మధ్య పంపిణీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రభుత్వ పరిపాలన శాఖలను మంత్రులమధ్య పునర్విభజన చేస్తూ, ఆంతరంగిక శాఖను- హోమ్- తాను స్వయముగా నిర్వహించటానికి తీసుకున్నారు. ఇంతవరకు యీ శాఖను నిర్వహిస్తున్న శ్రీ మందుల నర్సింగరావుగారికి పురపాలక సంఘాలపరిపాలన, పశుగణాభివృద్ధి, మత్స్య పరిశ్రమలను యిచ్చారు.

శ్రీ పల్లంరాజుగారు నిర్వహిస్తూ ఉండి, వారి తరువాత ముఖ్యమంత్రి నిర్వహిస్తూఉండిన ఆడపుల శాఖను ముఖ్యమంత్రి సంజీవయ్య, వ్యవసాయ శాఖమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డికి కేటాయించారు.

శ్రీ పల్లంరాజుగారు రాజీనామా యిచ్చాక వారు నిర్వహిస్తూ ఉండిన శాఖలను తామే నిర్వహిస్తూ యిప్పుడు ముఖ్యమంత్రి, ఐదారుగురు మంత్రుల మధ్య పునర్విభజన చేశారు.

హోంశాఖ నేగాక, ముఖ్యమంత్రి యిదివరకు నిర్వహిస్తూఉండిన సాధారణ పరిపాలనాశాఖ, పరిశ్రమల శాఖను గూడా నిర్వహిస్తున్నారు.

పాఠశాలల్లో బాలికల దుస్తులు: ప్రభుత్వం కొత్త ఉత్తరువు

బందరు, జూన్ 14: విద్యార్థుల్లో జాతిపట్ల విచక్షణ తొలగించడానికి, క్రమశిక్షణను పెంపు చేసేందుకు ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో ఉత్తర్వు పంపుతూ, అందులో విద్యార్థినులంతా, చీరలు పరికిణీలు, గౌనులు, ఊదారంగురవి, జాకెట్లు ఎరుపువి, రిబ్బన్లు ఆకుపచ్చ రంగు విధరించాలని కోరబడ్డారు. పాఠశాలలు మూసివేసే ముందే ఈ విషయం ప్రధానోపాధ్యాయినులు విద్యార్థినులకు తెలియజేయగా, ఆ ప్రకారం కొందరు దుస్తులు తయారు చేయించుకొన్నారు.

కాని పాఠశాలలు తిరిగి తెరిచిన పిమ్మట పాత ఉత్తర్వులు మార్చుచేసి చీరలు, లేత ఆకుపచ్చ, జాకెట్లు తెలుపు, గౌనులు పోలీలు కూడా ఆకుపచ్చలోను, లంగాలు జాకెట్లు తెలుపురంగువి ధరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయినులు చెపుతున్నారు. ఈ క్రొత్త ఆదేశం లోగడ ఉత్తర్వు ప్రకారం దుస్తులు తయారు చేసుకున్న వారికి ఆర్థికంగా బాధ కల్గించుతున్నది.

ఒరిస్సా శాసనసభపార్టీ నాయకుడుగా పట్నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

ముఖ్యమంత్రిగానేకాక కొన్నాళపాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగాకూడాఉండే సూచన

ఈ నెల 26 న కొత్తమంత్రివర్గ ప్రమాణస్వీకారం

కటక్, జూన్ 16: ఒరిస్సా శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకుడుగా శ్రీ విజయానంద పట్నాయక్‌ను, ఉపనాయకుడుగా శ్రీ పీరేన్ మిత్రాను నేటి పార్టీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వచ్చే జనరల్ ఎన్నికలు ముగిసే వరకు శ్రీ పట్నాయక్ ముఖ్యమంత్రిగాను, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కూడాను ఉంటారని తెలుస్తోంది.

ఇవాళటి పార్టీ సమావేశంలో శ్రీ పట్నాయక్ ప్రసంగిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు శాసనసభా కాంగ్రెసు సంయుక్త సమావేశాలు ఏడాదికి రెండుసార్లు జరపాలని ఆ సమావేశాలలో ప్రభుత్వ విధానాలను చర్చించడం, జరిగిన కృషిని సమీక్షించడం, జరుగుతుందని చెప్పారు. ఏమంత్రిలో అయినా లోపాలు కనిపిస్తే తీసివేయడం అయిన విషయంలో వ్యవహరించటం జరుగుతుందని మంత్రులు పారిపోవడాలు కార్యక్రమాలు నిర్ణయించే సాధనాలు మాత్రమేగాని ఐదేళ్ల దాకా తీరికగా కూర్చునేందుకు గాదని, ప్రదేశ్ కాంగ్రెసు స్పష్టంచేసిందని తెలిపారు. ప్రదేశ్ కాంగ్రెసు తచ్చేసమావేశం బోలంగీరుపద్ద జరుగుతుంది.

సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగిందని శ్రీ పట్నాయక్ విలేఖరులతో అన్నారు. శ్రీ మెహతాబ్‌ను ఆహ్వానించామని, కాని ఆయన రాలేదని, ఆలోటు కనుపించిందని అన్నారు. మంత్రివర్గ నిర్మాణంగురించి సమాలోచనలకై రేపు ఢిల్లీకి బయలుదేరి వెడుతున్నామని చెప్పారు. మంత్రుల సంఖ్య నిర్ణయించేందుకు కేంద్ర పార్లమెంటరీబోర్డు 22 తేదీన సమావేశ మవుతున్నదన్నారు. ఏదిఎలా వున్నా జూన్ 26 లోగామాత్రం మంత్రివర్గం అధికారం స్వీకరించటానికి వీలుపడుతుందని వివరించారు.

10 మంది మంత్రులు: 6 గురు ఉపమంత్రులు

ఒరిస్సా మంత్రివర్గంలో 6 గురు ఉపమంత్రులతోసహా 16 మంది మంత్రులు వుంటారని తెలుస్తున్నది.

శాసనసభ కాంగ్రెసుపక్ష కార్యదర్శి, ఛీఫ్ విప్‌లను, నియమించే అధికారం పార్టీ నాయకునికి నేటి సమావేశంలో ఇచ్చారు. పాల్ లవారా, తత్పేర్, నియోజకవర్గాల రాజీనామా చేస్తారు. నియోజకవర్గానికి నుంచి ఎన్నికయిన శ్రీ పవిత్రమోహన్ ప్రధాన్ తత్పేరి

కాంగ్రెసు అభ్యర్థుల మితిమీరిన ఖర్చులు

దర్యాప్తు చేయాలని ప్రజా సోషలిస్టుపార్టీ కోర్కె

కటక్, జూన్ 16; శాసన సభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు మితిమీరిన ఖర్చులు చేశారని, ఈ విషయమై ఎన్నికల సంఘంగాని స్వతంత్ర అధికార వర్గంగాని దర్యాప్తుచేయాలని ఉత్కళ ప్రజా సోషలిస్టుపార్టీ నేడు ఒక తీర్మానంలో కోరింది. ఎన్నికలలో కాంగ్రెసు అధిక స్థానాలు సంపాదించినా నూరింట 56 మంది వోటర్లు కాంగ్రెసుకు వ్యతిరేకంగానే తీర్పు నిచ్చారని పేర్కొన్నది. తమపార్టీ ఇంచుమించు వెనుకవున్న బలం నిలబెట్టుకోగలిగినా, తతిమా పార్టీలు తీవ్రంగా దెబ్బతినడం గమనార్హమని వివరించింది. శ్రీ ప్రసన్న కుమార్ దాస్‌ను పార్టీ నాయకుడుగా ఎన్నుకున్నది.

సంగ్రామ పరిషత్ సత్యాగ్రహ విరమణ

అస్సాంఆందోళనజరపదలచిన హర్తాళ్ రద్దు

సిల్చార్, జూన్ 16: — జిల్లాలో సత్యాగ్రహం నిలిపివేయాలని జిల్లా సంగ్రామ్ పరిషత్ నిర్ణయించింది. 19 న జరుగవలసివున్న రాష్ట్రవ్యాప్త హర్తాళ్‌ను కూడా ఉపసంహరించుకుంది.

కచార్ డిప్యూటీ కమిషనరు శ్రీ ఆర్. కె. త్రివాత్సవ నేడీ విషయం నెల్లడిస్తూ భాషా ఆందోళన సందర్భంలో అరెస్టయినవారిని విచారణలో వున్నవారిని, నేడే విడుదలచేస్తామన్నారు. విధ్వంసక చర్యలు జరిపిన వారినిమాత్రం విడుదల చేయబోమని చెప్పారు. పరిషత్ నాయకులు ఢిల్లీ వెళ్ళి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకుని మాట్లాడేందుకు గాను తాత్కాలికంగా ఈఉద్యమం నిలిపివేయాలని తప్పందం కుదిరినట్లు తెలిపారు.

భాషా అల్పసంఖ్యాకుల హక్కుల రక్షణ

వివిధ రాష్ట్రాలలోవున్న భాషా అల్ప సంఖ్యాకుల హక్కుల రక్షణ విషయం రాష్ట్రాల ముఖ్యమంత్రులు జాతీయాంగమంతి కలిసి చర్చిస్తారని తెలిసింది. రాష్ట్రాలకు 1956 లో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన నివేదిక అమలు గురించికూడా చర్చిస్తారు. ఈసమావేశం బహుశః ఆగస్టులో జరుగవచ్చు.

దక్షిణ ప్రాంతనుంచి ఈనివేదిక విషయమై కొన్నిచర్యలు అమలుజరిపి వున్నది. మిగతా మండలులుకూడా సమస్యను పరిశీలించాక అన్నీకలిసి తిరిగి చర్చిస్తాయి. ముఖ్యమంత్రి స్థాయిలో ఈపరిశీలన జరగాలని శ్రీ బి. సి. రాయ్ వాదిస్తున్నారు.

అతి త్వరలో

కుదుళ్లను బలపరచుటయే గాక, మనోహరమైన నిడుపాటి నల్లని శిరోజములను పెంపొందించును. దీనిలో చేర్చిన ఔషధి సంపత్తివల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవకుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలోగాని కలిపి నిత్యం వాడండి. తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి. దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.

రీటా
అందమైన కేశ సంపదకు అలంకారము

వీటో కంపెనీ,
మద్రాసు-1

తాడిపత్రి మునిసిపాలిటీ

టెండరు ప్రకటన

మునిసిపల్ ట్రాక్టరునకు 1961–62 సంవత్సరముతో అవసరమైన సరిగ్ మరియు యితర సామాన్ల సప్లయికొరకు మునిసిపలు కమిషనరు 23–6–61 తేదీ సా॥ 4 గంటలవరకు లేక అంతకుముందుగా సీలువేసిన టెండర్లను, రు. 50 రుసుముతో సొమ్ముతోకూడా అందుకొనెదరు. టెండరు ఫారములు మరియు యితర వివరములు కావలసినవారు తాడిపత్రి మునిసిపలు ఖజానాలో 0–25 పని పైలు చెల్లించి పొందవచ్చును.

ఎస్. వి. సుబ్బారావు,
మునిసిపల్ కమిషనరు, తాడిపత్రి.

తిరుమల-తిరుపతి దేవస్థానములు

శ్రీ వెంకటేశ్వర సంగీత, నృత్యకళాశాల తిరుపతి.

ఈ కాలేజియందు బి. మ్యూజిక్ డిగ్రీ, సంగీత విశారద, నాట్య విశారద కోర్సులందు విద్య గలపబడును. పి. యు. సి. పరీక్ష పాసైన విద్యార్థులు (i) సంగీత పరీక్ష అయినవారు లేక (ii) సంగీతమునందు అభిరుచిగలిగి చక్కని ప్రవేశముగలవారు బి. మ్యూజిక్ డిగ్రీకోర్సులో ప్రవేశించుటకు అర్హులు. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష అయిన విద్యార్థులు, సంగీత పరీక్షలోగాని లేక నృత్య పరీక్షలోగాని పాసైనను లేక యీ కళలందు నేర్పువున్నను అట్టివారు సంగీత విశారద మరియు నాట్య విశారదకోర్సులందు (పరుస క్రమమున) చేర్చుకొనబడుదురు. ప్రాక్టికల్ శిక్షణలో గాత్ర సంగీతము, వీణ, ఫిడేలు, గోటువాద్యము, మృదంగము, ధరణివాద్యము నేర్పబడును. ఈ ప్రాక్టికల్ శిక్షణకు ప్రతి విద్యార్థి ఒకటి మెయిన్ క్రిందను మరియొకటి సబ్ సిడియరీ క్రిందను తీసికొనవలెను.

ఈ కాలేజి చేసవి కలువుల తరువాత 1961 జూలై 6వ తేదీ గురువారం తెరిచెదరు.

దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ కావలసినవారు 0–50 పని పైలు కాలేజి ఆఫీసులో చెల్లించిగాని, లేక ప్రిన్సిపాల్, ఎస్. వి. కాలేజి ఫార్ మ్యూజిక్ అండ్ డాన్సింగ్, తిరుపతివారి పేర పోస్టల్ ఆర్డరు తీసికొని పంపుమనవలెనని కోరుచున్నాము. తగినంత స్టాంపు వేసిన కవరులో కూడా ఉత్తరం ప్రిన్సిపాలునకు 1961 జూలై 1వ తేదీలోగా చేరేట్లు వ్రాసినయెడల, పంపబడును.

సి. అన్నారావు, బి.ఎ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టి. టి. దేవస్థానములు & కాలేజి పరిపాలనాధికారి, తిరుపతి, 5–6–61.

శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల,

తిరుమల - తిరుపతి (ఆంధ్రప్రదేశ్,

సాంప్రదాయిక

I. వేదములు (10) సంవత్సరములకోర్సు

(1) ఋగ్వేదము: సమగ్రమైన వేద భాగములు. పద, క్రమ, జట, ఘనాంతము, లక్షణములు, వేదభాష్యములో సహా — గద్యర్థ మంటూ ఎంట్రన్సులో సూచనమైన సంస్కృత గ్రంథములు, సకల శాస్త్ర ప్రకరణ గ్రంథములు.

(2) యజుర్వేదము: —దం—

(3) సామవేదము: సమగ్రమైన వేద భాగములు—లక్షణ సూత్రము, వేద భాష్యములతో సహా, ఎంట్రన్సులో సూచనమైన సంస్కృత గ్రంథములు. సకల శాస్త్ర ప్రకరణ గ్రంథములు.

(4) అథర్వవేదము: సమగ్రము లక్షణా సహిత వేద భాష్యాదులతో సహా ఎంట్రన్సులో సూచనమైనసంస్కృత గ్రంథములు, సకలశాస్త్ర ప్రకరణ గ్రంథములు.

II. ఆగమ శాస్త్రములు – (8) సంవత్సరముల కోర్సు

(1) పాంచరాత్రము: సమగ్రమైన ఆగమశాస్త్ర గ్రంథములు – ఉపనిషత్తులు – సంహితలు. వినియోగాదులతో సహా. భాష్య గ్రంథములు. ఎంట్రన్సుపరీక్షతో సూచనమైన సంస్కృత గ్రంథములు. సకల శాస్త్ర ప్రకరణ గ్రంథములు.

(2) పాంచరాత్రము: —దం—

III. దివ్య ప్రబంధము – (8) సంవత్సరముల కోర్సు

సమగ్ర ద్రావిడ దివ్య ప్రబంధములు – రహస్యములు, వ్యాఖ్యానములు, భగవద్విషయము. నాలాయిర వ్యాఖ్యానములు. ఎంట్రన్సుపరీక్షతో సూచనమైన సంస్కృత గ్రంథములు – నిఖిల ప్రకరణ గ్రంథములతో సహా.

NB: ఈ కోర్సులయిన్నియును ఉచిత భోజనాది సౌకర్యములతో బాటు ఉచితముగ బోధింపబడును. విద్యార్థులు 12 సంవత్సరములకు లోబడి ప్రాథమిక విద్యను పూర్తిచేసినవారుగా నుండవలయును. అప్లికేషన్ మొదలగువానిని 0–15 న. పై॥ స్టాంపులను పంపి శ్రీ వేంకటేశ్వర వేదపాఠశాలాధ్యక్షులవారి నుండి తెప్పించుకొనగలరు.

ప్రవేశార్హత గలవారలు, అప్లికేషను ఫారములో కావలసినవివరములతో సహా జూలై నెల 25వ తేదీలోపల శ్రీ వేం. వే. పాఠశాలాధ్యక్షులవారికి పంపుకొనవలయును. చేర్చుకొనబడు విద్యార్థులను జూలై 30వ తేదీన ప్రవేశపత్రములు పంపబడును. వారలు 5–7–61 తేదీనాటికి తిరుమలలో శ్రీ వేం. వే. పాఠశాలాధ్యక్షులవారి సమ్ముఖమున హాజరుకాగలరు.

(సం) చెలికాని అన్నారావు, బి.ఎ.,
తిరుపతి 18–6–61 } తిరుమల తిరుపతి దేవస్థానముల కార్య నిర్వాహకులు.

వికలాంగులైన విద్యార్థులకు సహాయం

కేంద్ర విద్యాశాఖచే ఉపకారవేతనాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 15: 1961–62 ఆర్థిక సంవత్సరములో అంధులు, చెవిటివారు, తడిగర అంగవైకల్యముగల విద్యార్థులకు ఉపకారవేతనాలు యిచ్చే పథకాన్ని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ తయారుచేసింది. ఉద్యోగ, విద్య, సాంకేతిక, వృత్తి విద్యాశిక్షణ కోర్సులకు ఈ ఉపకారవేతనాలను యిస్తారు. దీనికి సంబంధించిన నిబంధనలు మొదలయిన వివరాలు 'శారీరకంగా అంగవైకల్యము గలవారికి భారతప్రభుత్వపు ఉపకారవేతనాలు' అనే చిన్న పుస్తకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రచురణల ఏజంట్లనుంచి దానిని వెల చెల్లించి పొందవచ్చు.

చదువుకు సంబంధించిన కోర్సులలో చేరగోరే విద్యార్థులు డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు నుంచి దరఖాస్తు ఫారములను పొందవచ్చు. దరఖాస్తులు డైరక్టరు కార్యాలయానికి చేరేందుకు ఆఖరు తేదీ 10–7–1961 తరువాత చేరే దరఖాస్తులు తిరస్కరింపబడతాయి.

సాంకేతిక, ఉద్యోగకోర్సులను అభ్యసించడంకోరే విద్యార్థులు డైరక్టరు, సాంకేతిక విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు నుంచి దరఖాస్తు ఫారాలను తెప్పించుకోవచ్చు. దరఖాస్తులు 5–7–1961 లోగా చేరాలి.

వికారాబాదులో నవగ్రహ ప్రతిష్ఠాపన

జూన్ 19 నుంచి మహోత్సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 15:— హైదరాబాదు జిల్లా వికారాబాదులో ఈనెల 19వ తేదీనుంచి 26వ తేదీవరకు వారం రోజులపాటు శ్రీ చెల్లంకొండ స్వాములవారు శ్రీ రామానంద సరస్వతీ స్వామివారి అధ్యక్షతన శ్రీరామ, విశ్వేశ్వర, కన్యకాపరమేశ్వరి, పాండురంగ, ఆంజనేయ, నవగ్రహ ప్రతిష్ఠాపనా మహోత్సవములు జరుగనున్నవని శ్రీ సింగారపు రామచంద్రయ్య వ్రాస్తున్నారు. ఈ ఉత్సవాలలో హరికథలు, పురాణాది పండిత కాలక్షేపములు, జరుగగలవని తెలుపుతున్నారు.

టెండరు నోటీసు

విడవనకల్లు విశాల సహకార సంఘము
విడవనకల్లు, అనంతపురం (జిల్లా)

ఈ దిగువ కనబడిన పనికి సంఘం ప్రసిడెంటుగారిచే 20–6–61 తేదీ సాయంత్రము 5 గంటల వరకు టెండర్లు తీసుకొనబడును. వీటికి సంబంధించిన వివరములు ఆఫీసుపనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(1) పని వివరము: విడవనకల్లు విశాల సహకార సంఘమునకు ఒక గోదాము కట్టించుట

ఎస్టిమేట్ మొత్తం: రు. 20,000
కట్టవలసిన డిపాజిట్టు రు. 500

(సం) డి. సిద్ధరామప్ప,
ప్రెసిడెంట్, విడవనకల్లు.

టెండరు నోటీసు

గుంటూరు మునిసిపాలిటీ కమిషనరు గారిచే, యీ క్రింది సామగ్రి సప్లయికి సీలువేసిన టెండర్లు 22–6–61 తేదీ సా॥ 4 గంటలవరకు అందుకొనబడి, అదేదినము మునిసిపల్ ఆఫీసులో సా॥ 4–30 గంటలకు తెరువబడును.

పని పేరు: 30" × 36" పరిమాణం గల స్పిన్‌డస్ట్ బిన్నులు
సంఖ్య: 200
ఎస్టిమేటు సొమ్ము: రు. 200
టెండరు ఫారము ఖరీదు: రు. 1.04

స్పెసిఫికేషనులలో నున్న టెండరు ఫారములు కావలసినవారు కమిషనరుకు దరఖాస్తుచేసి పొందవచ్చును.

జి. నరసింహస్వామి,
కమిషనరు & స్పెషల్ ఆఫీసరు,
గుంటూరు మునిసిపాలిటీ, గుంటూరు.

ముమ్మిడివరం పంచాయితి

టెండరు నోటీసు

స్టేషనరీ వగైరా సామానులు 1961–62 సం॥రమునకు ముమ్మిడివరం పంచాయితి సమితికార్యాలయమునకు సప్లయిచేయుటకు సీలువేయబడిన టెండర్లు 1–7–61 తేదీ మ॥ 4 గం॥ల లోపుగా అమలాపురం తాలూకా ముమ్మిడివరం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి పంపింపవలెను. టెండర్లు ఆరోజున సాయంకాలం 5 గంటలకు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే గాని, వారి అధికారము పొందిన వారిచే గాని పంచాయితి సమితి కార్యాలయములో తెరువబడును. వలయువారు టెండరుఫారము షెడ్యూలు, డిపాజిట్టు, మరియు వగైరా వివరములు సదరు కార్యాలయమునుండి పోస్టు ద్వారా గాని, స్వయముగా గాని పొందవచ్చును.

(సం) కూచిమంచి శివకామేశ్వరరావు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు,
ముమ్మిడివరం. 12–6–61.

కృష్ణన్ మృతి తీరని లోటు

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 15: భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ డా॥ కె. యస్. కృష్ణన్ మృతికి సంతాప సందేశాన్ని పంపారు.

"డా॥ కృష్ణన్ అకాలమరణం విని చాలా దుఃఖించాను. ప్రముఖ శాస్త్రజ్ఞుడేకాక గొప్పసాహిత్య కళాపిపాసిని మనము కోల్పోయాము. డా॥ కృష్ణన్ తమిళ సంస్కృతులలో పండితుడు. భారతీయ భాషల అభివృద్ధిలోను వేదాంతంలోను శ్రద్ధాసక్తులు కలవారు.

డా॥ కృష్ణన్ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను." అని డా॥ ప్రసాద్ సందేశంలో పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ

"డా॥ కృష్ణన్ మరణవార్త తెలిసి విభ్రాంతిచెంది చాలా దుఃఖించాను. ఆయన మృతి భారత్‌కు ముఖ్యంగా భారతీయ శాస్త్రవిజ్ఞానానికి తీరని లోటు. దయచేసి ఆయన కుటుంబానికి నేషనల్ ఫిజికల్ లేబరేటరీలోని ఆయన సహోద్యోగులకు నా ప్రగాఢ సానుభూతి సంతాపాలను తెలియజేయండి" అని ప్రధాని శ్రీ నెహ్రూ శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ భేథనగర్‌కు పంపిన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

"డా॥ కృష్ణన్ మృతి ప్రపంచ విద్యారంగానికి గొప్ప నష్టం." అని డా॥ కె. యల్. శ్రీమాలి పేర్కొన్నారు.

"శాస్త్రీయ విద్యావ్యాప్తి ప్రణాళికల తయారుచేయడంలో అనుభవంకల భారతీయ ప్రముఖులలో డా॥ కృష్ణన్ ఒకరు. ఆయన మృతి తీరని లోటు," అని కేంద్రమంత్రులలోని "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్" డైరక్టర్ డా॥ యస్. భగవంతం సంతాప సందేశంలో పేర్కొన్నారు.

డాక్టర్ హెచ్. జె. భాభా:

"డా॥ కృష్ణన్ మృతి భారతీయ విజ్ఞాన శాస్త్రానికి, దేశానికంతటికి గొప్ప నష్టము. డా॥ కృష్ణన్ భారతీయ విజ్ఞాన శాస్త్రాభివృద్ధికి నిధిగా వుండేవారు."

"ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్" ఉపాధ్యాయులు విద్యార్థులు నేడెక్కడ సమావేశమై డా॥ కృష్ణన్ మృతికి సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానించారు.

"డా॥ కృష్ణన్ నిర్యాణము భారత్‌లోనే కాక విజ్ఞాన ప్రపంచంలో కూడా గొప్ప లోటును కల్పించింది." అని మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ లక్ష్మణస్వామి ముదలియార్ అన్నారు.

డాక్టర్ కృష్ణన్‌కు అంత్యక్రియలు

న్యూఢిల్లీ, జూన్ 14: ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ వి. గోపాలరెడ్డి, డా॥ ఎం. ఎస్. థేకర్ ప్రభృతులు డా॥ కృష్ణన్ ఇంటికి వెళ్ళి తోడేరు లర్పించారు.

డా॥ కృష్ణన్‌పట్ల గౌరవ చిహ్నంగా నేడు కేంద్రశాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనాసంస్థ, అన్ని లేబరేటరీలు, విశ్వవిద్యాలయ విశాల సంఘం కార్యాలయాలను మూసివేశారు.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ, శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనామండలి; శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక శాఖల మంత్రిత్వశాఖల తరఫున డా॥ కృష్ణన్ భౌతిక సమాంతపు పుష్పగుచ్ఛాలుంచారు. డా॥ హోమి భాభా, శ్రీ యం. యస్. థేకర్ గార్లు కూడా పుష్పగుచ్ఛాలుంచారు.

'అత్యంత విషాదకర సంఘటన'–రాజాజీ సంతాపం

మద్రాసు, జూన్ 15: డాక్టర్ కృష్ణన్ మృతిని యీ సంవత్సరం యింతవరకు జరిగిన సంఘటనలలో అత్యంత విషాదకరమైన సంఘటనగా శ్రీ సి. రాజగోపాలాచారి అభివర్ణించారు.

డా॥ కృష్ణన్ మరణం, అసంఖ్యాకంగా ఉన్న ఆయన మిత్రులకు ఎంతో విచారం కలుగజేయటం అట్లా ఉంచి ఆయన మృతివల్ల ఎంతో తీరని నష్టం వాటిల్లిందనీ, ముఖ్యంగా తమిళము, ఆధునిక విజ్ఞాన శాస్త్రాభిమానులకు మరింత నష్టానికి లోనైనారనీ శ్రీ రాజగోపాలాచారి చెప్పారు.

"ఆధునిక భారతదేశంలో డా॥ కృష్ణన్ సుప్రసిద్ధుడైన వ్యక్తి. ఆయన అందరి ఆదరాభిమానాలను దూరగొన్నారు. ఆయన నిజంగా పుణ్యపు పుంగవుడు" అని పత్రికలకు జారీచేసిన ప్రకటనలో రాజాజీ తెలిపారు.

మద్రాసు, జూన్ 14:— టి. టి. టి. దేవస్థానాధికారులకు నగరంలో పునరావాస సౌకర్యాలను ఏర్పాటు చేసే విషయమయి కేంద్ర విద్యుత్ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు మద్రాసు రాష్ట్ర వ్యవహారాల మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలాన్ని కలుసుకొని చర్చించినట్లు తెలుస్తోంది.

క్రీడారంగం

భారతీయ హాకీ జట్టుతో వెల్లింగ్టన్ సమఉజ్జీ

రెండు జట్లు రెండేసి గోలులు చేసిన వైనం

వెల్లింగ్టన్, జూన్ 15: ఇండియన్ వాండరర్స్‌కు, వెల్లింగ్టన్‌కు యిక్కడ జరిగిన హాకీ పోటీ "డ్రా"గా అంతమైనది. రెండు జట్లు చేరి రెండు గోలులు చేసినవి.

భారతజట్టు ఇంతటిగట్టి పోటీని న్యూజిలెండ్ లో ఎదుర్కొనడం ఇదే మొదటిసారి.

విరామసమయానికి భారతీయులు 1–0 గోలుతో ఆధిపత్యం వహించివున్నారు. కాని ఆటనువెంటనే వెల్లింగ్టన్ టీము రెండుగోలులు పెనాల్టీ కార్నర్‌ల ద్వారా చేసి ఆధిపత్యం సంపాదించింది (2–1).

అక్కడనుంచి భారతీయులు విపరీతంగా క్రమించారు. తుదకు పెనాల్టీ బుల్లి ద్వారా గోలు సాధించారు (2–2). శ్రీ గురుదేవ్ రెండుగోలులూ సాధించారు.

భోపాల్ జట్టుకు బి బి దుల్లాకప్

భోపాల్, జూన్ 15: అఖిలభారత చిల్డ్రెన్స్ గోల్డ్‌కప్ హాకీటోర్నమెంటు ఫైనల్‌లో భోపాల్ టీము మధ్యప్రదేశ్ సెక్రెట్రీ సి టీ బోర్డు, ఝాన్సీటీమ్ సెంట్రల్ రైల్వేను 1–0 గోలుతో ఓడించింది.

ఆట మరి పదునిమిషాలకు ముగియనున్నదనగా భోపాల్ లెఫ్ట్‌ఇన్ ఇనామీర్ రహ్మాన్ గోలు సాధించారు.

వెహికిల్ సబ్ డివిజన్ పోటీ

హైదరాబాద్ ఫుట్‌బాల్ పోటీలలో

హైదరాబాద్, జూన్ 15:— నేడిక్కడ ఫతే మైదానంలో మొదటి డివిజన్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో రైల్వే రిక్రియేషన్ క్లబ్ వెహికిల్ సబ్ డివిజన్‌టీమును 2–1 గోలులతో ఓడించింది.

విరామ సమయానికి రెండు టీములూ చెరి ఒక గోలుతో సమంగా వున్నవి.

వెహికిల్ సబ్ డివిజన్ విజేతలు.

త్వరలో ఫెజర్ విరమణ

లండన్, జూన్ 15: ప్రపంచ ఖ్యాతి గడించిన ఆస్ట్రేలియన్ టెన్నిస్ ఛాంపియన్ శ్రీ లీల్ హెచ్ ఫెజర్ ఈ టెన్నిస్ సీజన్ కాగానే టెన్నిస్ ఆడ్డ పోటీలనుంచి విరమించవచ్చునని నిన్న తెలిపినట్లు తెలిసినది.

"ఎనిమిది తొమ్మిదేళ్ళుగా టెన్నిస్ ఆటలో పడి దేశ దేశాలలో పర్యటిస్తూ వచ్చాను. కాబట్టి విశ్రాంతి కావాలి, కాగా సవంబర్‌లో తండ్రి కావాలనుకున్నాను" అని అన్నారు.

27 సంవత్సరాల వయసుకల శ్రీ ఫ్రేజర్ నిడుజే వివాహం చేసుకొన్నారు.

స్టాక్‌హోమ్ టెన్నిస్ పోటీలు

భారత్‌కు తృతీయ స్థానం

స్టాక్‌హోమ్, జూన్ 12:— ఏడు రోజులపాటు యిక్కడ జరిగిన అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటులో ఆస్ట్రేలియా, అమెరికా, భారత్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించినవి.

నేడు భారత్ ఆర్జెంటీనాను 2–1 మ్యాచీలతో ఓడించింది. స్వీడిష్ ఆటగాడు స్టాకన్‌బర్గ్ భారత్ తరఫున నేడు ఆడినారు. డబుల్స్ పోటీలో కృష్ణన్, స్టాకన్‌బర్గులను, మెరియా సారియానోలు 0–6, 6–8, 6–1 గేములప్రకారం ఓడించారు.

టెనిసా సమావేశం నిర్విఘ్నంగా కొనసాగటం కృతజ్ఞతి చూపించాల్సిన విషయమని వారు చెప్పారు.

లాన్‌టెన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్గించుకోవటం జాతీయ ప్రయోజనానికి టెనిసా సమావేశం విఘాతం కలుగుతుందని వారు చెప్పారు.

శ్రీ మీనన్‌కు విదేశాల శ్రీయం లో సహాయకులు మంత్రులు, సర్దార్ నూరజిత్ సింగ్, శ్రీ కె. రఘురామయ్య తదితరులు స్వాగతం చెప్పారు.

'బేషరతుగా ఇస్తే స్వీకరిస్తాం'

రష్యా సహాయం గురించి ఇరాన్ మంత్రి ప్రకటన

టెహరాన్, జూన్ 14: రష్యా కనక బేషరతుగా రాజీయ సంబంధం ఏమీలేకుండా ఎటువంటి సహాయం చేసినా ఇరాన్ స్వీకరిస్తుందని వ్యవసాయమంత్రి హసన్ అర్సంజనీ ఇవ్వాళ అన్నారు.

మరి ఇరాన్ మధ్యప్రాంత రక్షణ ఒడంబడికలో చేరివున్నదికదా అని అడగగా, ఆ ఒడంబడిక సందర్భంలోకూడా ఇరాన్ సైనిక సహాయానికంటే ఆర్థిక సహాయానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తోందని శ్రీ అర్సంజనీ అన్నారు.

వివిధ భారతీయ భాషలలో సమగ్ర సాంకేతిక పదకోశం

విద్యాశాఖ కృషి: సెప్టెంబర్‌లో ప్రచురణ

న్యూఢిల్లీ, జూన్ 14: వివిధశాస్త్రాలలోని యావత్తు సాంకేతిక పదజాలాన్ని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ పద్ధతిగా ఒక శబ్దకోశం రూపంలో తీసుకురానున్నది. ఈ శబ్దకోశం ఈ ఏడాది సెప్టెంబర్ మాసంలో వెలువడుతుందని భావిస్తున్నారు దీన్ని భారతీ భాషలన్నింటిలోనూ ప్రచురిస్తారు.

గత పక్షల్లోనూ విద్యామంత్రిత్వశాఖ భారతీయ భాషలలో వివిధ పాఠ్యాంశాలకు పదాలను కూర్చుతున్నది ఇంతవరకు 2.8 లక్షల పదాలు కూర్చారు బి. ఏ. బి. ఎస్. ప్రమాణాల వరకు వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన సాంకేతిక పదజాలాన్నంతటినీ కూర్చుటం జరిగింది

ప్రస్తుతం ఇంజనీరింగ్, వేదాంత శాస్త్రం, మానవశాస్త్రం, సాంఘిక శాస్త్రం మొదలైన వాటిలోనికి జరుగుతున్నది.

ప్రభుత్వం, మానవశాస్త్రం, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన పదాల జాబితాలను ఒక సహాయక సమితిని ఏర్పాటు చేయటానికి నిశ్చయించింది. ఈ సమితి వచ్చే నెల ప్రారంభంలో తొలిసారి సమావేశం కానున్నది. సమితి ఇప్పటి వరకు కేంద్రహిందీ డైరక్టరేట్ సమకూర్చిన పదాలను పరిశీలించి, ఇకముందు కూర్చవున్న పదాలను పర్యవేక్షించవలసి యున్నది.

సాంకేతిక, విజ్ఞాన శాస్త్రాలకు చెందిన పదాల కూర్పుకు ఆయానిపుణుల ఒకరిద్దరు బహుభాషాకోవిదులతో కూడిన ఒక సంఘాన్ని కూడా ప్రభుత్వ ఏర్పాటు చేయనున్నది.

ఇంతవరకు జరిగిన పనిని పరిశీలించవలసి యున్నదని ఈ సంఘం అభిప్రాయపడింది పరాలే ఆమలులోకి రావాలని, ప్రభుత్వం భావిస్తున్నది. ఈ రంగంలో పని చేస్తున్న వివిధ సంస్థల మధ్య సామరస్యం నెల్పుకోవటానికి సంఘానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కేంద్ర ప్రభుత్వం కోరుతున్నదని తెలుస్తున్నది.

మద్రాసు వార్తలు:

అధ్యాపకులపిల్లలకు 47 ఉపకారవేతనాలు

ప్రతి సబ్జక్టులోను సగటున 60 మార్కులు వస్తేనే దరఖాస్తు

మూడవ ప్రణాళికలో భారతప్రభుత్వం ప్రైమరీ, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల పిల్లలకు ఉపకారవేతనాలు యివ్వడానికి నిశ్చయించింది. మద్రాసు రాష్ట్రానికి 47 వేతనాలను మంజూరుచేశారు. గత సూర్తి స్కూలు ఫైనల్ లేక మెట్రిక్ పరీక్షలో ప్రతి సబ్జక్టులోను సగటున 60 మార్కులకు తక్కువ కాకుండా వచ్చిన పై ఉపాధ్యాయుల పిల్లలు ఉపకార వేతనానికి దరఖాస్తు పెట్టుకోవచ్చు. ఫలితాలు ప్రకటించిన 60 రోజులలో ఏలతమ దరఖాస్తులను డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ మద్రాసు–6 చిరునామాకు పంపుకోవాలి.

నగర పాఠశాలల్లో ప్రవేశాలకు రద్దీ

మద్రాసు, జూన్ 14: అదనపు పాఠశాలలు తెరిచినప్పటికీ, కొన్ని పాఠశాలల్లో ప్రతి సెక్షనులు ప్రవేశపెట్టినప్పటికీ మద్రాసు నగరంలో ప్రతి ఏడులాగానే ఈ ఏడుకూడా ప్రవేశాలదండయాత్ర మామూలుగా జరుగుతోంది. తమఅబ్బాయి, అమ్మాయిలను, స్కూల్లో చేర్చించడమనే సమస్య తల్లిదండ్రులకు ఒక తీరొక్కటిగా తయారయి కూర్చుంది. రోజూ ప్రొద్దున్న మొదలు పాయంత్రం వరకు అంతులేని క్యూలో నిలబడి పాఠశాలా ప్రవేశం కొరకు పిల్లల తల్లితండ్రులు పడేకానిపాట్లు పడుతున్నారు.

నగరంలో మొత్తం 70 ఉన్నతపాఠశాలలున్నాయి. వీటిలో చాలా స్కూళ్లు వేసవి అనంతరం ఈనెల రెండవ వారంలో తెరిచారు. ప్రవేశాల చేట ఈనెల మొదట్లోనే ఆరంభమైంది. నగరకళాశాలల్లోకూడా సీట్లపట్ల ప్రారంభమయింది.

స్కూలుఫైనలు ఇంగ్లీషు, తెలుగు, తమిళం పాఠ్యపుస్తకాలు ఇంకా రాలేదని తెలుస్తోంది. పాఠశాలలు తెరిచిన రోజునుంచే పాఠాలు ప్రారంభించాలని అధికారుల ఆదేశం!

వైద్య కళాశాలల్లో ప్రవేశం

మద్రాసు, జూన్ 14: మద్రాసు రాష్ట్రంలోని ఆయుర్వేద వైద్య కళాశాలల్లో ప్రవేశానికి అభ్యర్థులను ఎన్నిక చేయుటకు పారిశ్రామిక వివాద న్యాయస్థానానికి (మద్రాసు) చెందిన శ్రీ కె. రామస్వామి గౌండర్ అధ్యక్షతన శ్రీ చంద్ర ముగ్గురు సభ్యులతో ఒక సెలక్ట్ కమిటీ ఏర్పాటయింది. తిక్కిన ఇద్దరు సభ్యుల పేర్లు: ఎస్వీరయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ (కుమారి), ఎ. వి. సూరికర్, వైద్యశాఖ అసిస్టెంట్ డైరక్టర్ డా॥ కె. పి. సారథి.

ఈ కమిటీ దరఖాస్తులను పరిశీలించి జిల్లా వారీగా, అభ్యర్థుల ఇంటర్వ్యూలు జరిపుతుంది. జూలై మొదటివారంలో ఎన్నికయిన అభ్యర్థుల జాబితా నిలువబడుతుంది.

అగ్గిపెట్టె ధర 7 న॥ పై॥

జూన్ 1 నుంచి అమలులోకి వచ్చిన ఎక్సయిజు సుంకం ఫలితంగా 60 పుల్లలకల అగ్గిపెట్టె ధర నేడు 6 న. పైసా నుంచి 7 న. పై. వరకు పెరిగింది. ఫ్యాక్టరీలలో తయారయిన అగ్గిపెట్టెల ధర మాత్రమే పెరిగింది. చేతితో తయారయిన పెట్టెల ధర మామూలుగానే వుంటుంది. ఈ సంవత్సరం మార్చి 1 నుంచి నిల్వయి అగ్గిపుల్లలపై ఎక్సయిజు సుంకాన్ని 57 న. పై. నుంచి 65 న. పై. వరకు పెంచారు.

పోలీసు కాన్‌స్టేబుల్‌పై దౌర్జన్యం

మద్రాసు జూన్ 14: నేటిఉదయం పార్టు పోలీసుస్టేషనుకు చెందిన కాన్‌స్టేబుల్ పై పదునయిన ఆయుధంతో ఎవరో గాయపరిచారు. ఒకపోలీసుమీద ప్రయాణిస్తున్న యిద్దర్ని పోలీసు పట్టుకోగానే ఆ యిద్దరిలో కొకడు పోలీసు పడి చేతిని ఒక పదునయిన ఆయుధంతో పొడిచి గాయపరిచాడు. ఒకడు పారిపోగా మరొకనిని అరెస్టు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 15:

వెండి రేటు	రు. 203—75
బంగారం రేటు	రు. 122—20
నవరత్న	రు. 94—75

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జూన్ 16: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మానగంజ్ హైదరాబాదు.

1 నువ్వులియ్యం	67/78
2 దొడ్డులియ్యం	54/56
3 ఆముదాలు లియ్యం	56/61
4 పల్లీలు 19 లియ్యం	55/58
5 గొట్టిలియ్యం	53/54
6 వెం. 24 లియ్యం	65/67
7 ఎన్. కె. వి. లియ్యం	63/65
8 కుసుమ లియ్యం	59/61
9 కె 12లియ్యం	62/63
10 శీల్డ్ బోగాలులియ్యం	61/62
11 తెల్ల జొన్నలు	36/40
12 దాసి జొన్నలు	32/37
13 పచ్చ జొన్నలు	34/37
14 పసుపు	115/11
15 కందులు	42/43.60
16 ఎర్ర కందులు	37/39
17 పెసలు	50/55
18 మినుములు	55/58
19 అలసందలు	
20 తవగలు	47/48.50
21 ఉలవలు	
22 శెనగలు	25/38
23 మిర్చి	106/140
24 వింటపండ్లు	75/82
25 తలి గడ	14/17
26 గోధుమలు	55/66
27 ఎర్ర గోధుమలు	
28 కుక్క గోధుమలు	
29 కుసుమలు	50/56
30 నువ్వులు	140/148
31 ఆలతి పెసలు దిప్పవి	82/90
32 ఆలతి పప్పు పెద్దది	115/116
33 ఆముదాలు	63/67
34 పత్తిగింజలు	33/37
35 మూసి	21/21.75
36 పెద్ద కందిపప్పు	59/60
37 చిన్న కందిపప్పు	52/54
38 పెసరపప్పు	75/76
49 తొగర పప్పు	72/77
41 మినపప్పు	55/56
42 బంక పప్పు	54/55
43 ధనియాలు	45/46
44 జీలకర్ర	85/95
34 ఆలతి కాయ	75

బంగారు మార్కెట్

హైదరాబాద్, జూన్ 16: సముద్రాల రామచెట్టుగారి సంధ్యయ్య, పెండి బంగారపు వర్తకులు, సిద్ధియాంబజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	141.00
2. తోలా వీరులు	141.25
3. నవరసు	95.50
4. పెండి 100 తులాలు	236.50

తుంబాసులోని రాజాజీహాలులో మట్టి, కొగిలిపు బొమ్మల ప్రదర్శన ఏర్పాటుచేశారు. చిత్రరోజు అనగా జూన్ 11 న కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ ప్రదర్శనను సందర్శించారు. ప్రదర్శన అర్థనైజరు శ్రీ కె. పెరుమాళ్ వడయారు ఒక కుక్కనమూనాను శ్రీ శాస్త్రికి చూపుతున్నారు. కుక్కను చేతిలో పట్టుకుని వున్న వారు శ్రీ ఒ. వి. అలగేశన్.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధచర్చల్లో జాగు

జెనీవా సమావేశంలో అమెరికా, రష్యా ప్రతినిధుల పరస్పర రోషణలు

జెనీవా, జూన్ 14: మూడు రాజ్యాలు అణ్వాయుధ నిషేధమహానభను విఫలంచేయాలనే ఉద్దేశ్యంతో అమరికా బ్రిటన్‌లు పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభించాయని సోవియట్ రష్యా నేడు ఆరోపించింది.

సోవియట్ ప్రతినిధి శ్రీ సెమ్యాన్ ట్సరాపకిన్ నేటి సమావేశంలో చాల ఉద్రేకంగా ప్రసంగిస్తూ పాశ్చాత్యుల వార్తాపత్రికలు సోవియట్ రష్యాపై గ్వబం ఎత్తాయని అన్నారు.

వార్తా పత్రికలనుండి కత్తిరించిన వారలకట్టనొకదానిని చూపించి 'ఈ కట్టలోని వార్తలన్నీ శుద్ధఅబద్ధాలు. పాశ్చాత్య ప్రతినిధుల పక్షం ప్రకారం సోవియెట్ రష్యాను హేళన చేస్తున్నారు' అని ఆయన అన్నారు.

అణ్వాయుధ పాటవపరీక్షల నిషేధాన్ని పాశ్చాత్యులు వాంఛించటం లేదని తెలిసిపోయిందనీ జెనీవాప్రతినిధులు ప్రవర్తన చాల అభ్యంతరకరంగా ఉన్నదనీ ఆయన అన్నారు.

అమెరికా సంస్థ మూడు రాజ్యాల ప్రతినిధుల సంఘ ఏక గ్రీవాభిప్రాయం క్రింద పనిచేయాలని రష్యా చేసిన ప్రతిపాదనను బ్రిటన్ అమెరికాలు కొనసాగటం సంధిపై సంతకాలు చేయకుండా తప్పించు కోవటానికేనని సోవియట్ ప్రతినిధి ఆరోపించారు. ప్రపంచంలో మూడువర్గాలు ఉన్న విషయాన్ని అమెరికా గుర్తించనవటం హాస్యాస్పదమని ఆయన అన్నారు.

అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ హెచ్ డీన్ మాట్లాడుతూ సాధారణ సమగ్ర నిరాయుధీకరణ అనే బృహత్ సమస్య పేరుతో సంప్రతింపులను గత 2½ సంవత్సరాలుగా ఏనుకకు త్రోసివేస్తున్నదని అన్నారు.

అణ్వాయుధాలపై న్యాయమైన నిర్బంధాలు ఉండాలనే విషయాన్ని శ్రీ సిరాజని రష్యా ఎల్లప్పుడూ అణ్వాయుధ పరీక్షలపై నిర్బంధమైన అంతిమ ఉండాలని కోరుతున్నట్లు ఆయన అన్నారు.

సోవియట్ ప్రతిపాదనలను ఉన్నదున్నట్లుగా పాశ్చాత్యులు అమోదిస్తేనే గాని సంప్రతింపులు కొనసాగే అవకాశం కనిపించటంలేదని బ్రిటన్ ప్రతినిధి సర్ మైకేల్ రైట్ అన్నారు.

లెనిన్‌గ్రాడ్‌లో శ్రీ అనంతశయనం

మాస్కో, జూన్ 15: భారత లోక్‌సభ సభాపతి శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ నిన్న లెనిన్‌గ్రాడ్ చేరారు.

పంచాయతీ రాజ్య పథకం

శ్రీ శంకర్‌రావ్ దేవ్ ప్రశంస

హైదరాబాద్, జూన్ 15: ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలో పంచాయతీ రాజ్యపథకాన్ని ప్రవేశపెట్టినందుకు, సర్వోదయవాయకుడు శ్రీ శంకర్ రావ్ దేవ్ నేడిక్కడ హర్షం ప్రకటించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత యీ 13 సంవత్సరాలలోను జరిగిన ఘటనలలో ఇది అత్యుత్తమమైనదిగా ఆయన అభివర్ణించారు.

"సరిఅయిన పంథాలో యిది మొదటి మెట్టు" అని విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ దేవ్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కార్మిక సదస్సు

జూన్ 17 నుండి రాజధానిలో ప్రారంభం

హైదరాబాద్, జూన్ 15: ఆంధ్రప్రదేశ్ కార్మికసదస్సు జూన్ 17 వ తేదీన ఇక్కడ ప్రారంభంకానున్నది. ఈ సదస్సు మూడు రోజులపాటు జరుగుతుంది.

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఈ సదస్సును ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు.

కార్మికసదస్సు ఆహ్వాన సంఘానికి రాష్ట్ర కార్మికశాఖామంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షులు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అణుశక్తి విభాగానికి స్వస్తి

వచ్చేఏడు ప్రారంభంకాగల సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 15: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అణుశక్తి పరిశోధనప్రణాళిక అమలు, ఆర్థిక వసతిలేనందున వాయిదా పడినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్‌శాఖ ఈవరకే వున్నది. ఈవిద్య సంవత్సరంనుంచి అణుపరిశోధన విభాగాన్ని ప్రారంభించాలని తలపెట్టబడింది.

ఇందుకు విద్యాశాఖ దాదాపు 85 లక్షలురూపాయలు, వైద్యశాఖ 15-20 లక్షలు కేటాయించవలసి వుంటుంది.

విశ్వవిద్యాలయ విరాళ నిర్వాయక సంఘంకూడా కొంత ఆర్థిక సహాయం సమకూర్చవలసి వుంటుంది.

ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఇందుకు తగు కేటాయింపులు జరగలేదు.

ట్రాంబేలోని అణుశక్తి రియాక్టర్ నుంచి ఐసోటోప్‌లు తీసుకొనవడానికి, కాన్సర్ వంటి వ్యాధులను అణుశక్తితో నిర్మూలించడం విషయమై పరిశోధనలు జరపడానికి ఈ ప్రణాళికలో అవకాశం కల్పించబడింది.

విశ్వవిద్యాలయ విరాళ నిర్వాయకసంఘం అధ్యక్షులు, ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ ఉపాధ్యక్షులు డాక్టర్ వి. ఎస్. కృష్ణమూర్తి పథకాన్ని వాయిదాకు ఒక కారణమని తెలుస్తున్నది.

రేడియోలజీ చికిత్సను ఆంధ్రవిశ్వవిద్యాలయంలోనే ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

వచ్చే విద్యా సంవత్సరంలో అణుశక్తి పరిశోధన విభాగం ప్రారంభించబడవచ్చునా.

సహకారసంఘాలద్వారా గ్రామీణపరపతి అభివృద్ధి

బొంబాయి, జూన్ 15: గ్రామీణ పరపతిపై దక్షిణంలోని 12 నిర్దిష్టజిల్లాలలో రిజర్వుబ్యాంకు నిర్వహించిన సర్వేను పరిశీలిస్తే, 'యీ జిల్లాలలో వ్యవసాయదారులు సహకార సంఘాలద్వారా స్వీకరించిన ఋణాల సగటు, 1951-52 లో 2 శాతంనుంచి, 1957-58 లో 12 శాతానికి హెచ్చినట్లు తేలిందని రిజర్వుబ్యాంకు నేడిక్కడ జారీచేసిన ఒక నివేదికనుబట్టి తెలుస్తున్నది. సహకార సంఘాల ప్రాధాన్యం ఏ విధంగా దినదినాభివృద్ధి చెందుతున్నదీ యీ విషయం సూచిస్తుందని యీ నివేదిక తెలుపుతున్నది.

1951-52, 1956-57, 1957-58 లో రిజర్వుబ్యాంకు చర్చకు నిర్ణయించిన జిల్లాలు: బర్దాన్ (పశ్చిమబెంగాల్) మాంఘీర్ (బీహార్), దియోరియా (ఉత్తరప్రదేశ్), జలంధర్ (పంజాబ్) జైపూర్ (రాజస్థాన్), సాగర్ (మధ్యప్రదేశ్), సూరత్ (గుజరాత్), అకోలా (మహారాష్ట్ర), నిజామాబాద్, (ఆంధ్ర), చెంగల్పూర్ (మైసూర్), చెంగల్పట్టు (మద్రాస్), క్విలన్ (కేరళ).

అధికోత్పత్తికృషిలో రైతులు ప్రభుత్వంతో సహకరించాలి

విశాఖజిల్లా యువరైతుసంఘం సభలో కేంద్రమంత్రి దేశముఖ్ ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, జూన్ 13: కేంద్ర వ్యవసాయశాఖలో మంత్రి డాక్టర్ పంజాబురావు దేశముఖ్ ఇక్కడికి సమీపంలోని చోడవరంలో విశాఖపట్టణంజిల్లా యువక రైతు సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ ఒక్కొక్క ప్రణాళికను అమలు జరుపుకుంటూ పోతున్న కొలదీ వ్యవసాయానికి ప్రాధాన్యం హెచ్చుతున్నదని, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట మొత్తం వ్యవసాయోత్పత్తి సగటున ప్రతి ఎకరాకు పండేపంట హెచ్చిందన్నారు. అయితే దేశంలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా అధికోత్పత్తిని కొనసాగించవలసిన అవసరం మాత్రం కలదన్నారు. హెచ్చుగాను, ప్రతి ఎకరాకు హెచ్చుగాను ఉత్పత్తి కొనసాగించాలంటే రైతుకు, ప్రభుత్వానికి, రైతువర్గానికి మధ్య సహకారం, సమన్వయం హెచ్చుగా వుండితీరాలన్నారు. రైతులనుంచి సహకారం రానప్పుడు ప్రభుత్వం ఏమిచేసినా చాలదని, దానివల్ల ఆశించిన ఫలితాలు సిద్ధించవని చెప్పారు.

యువక రైతుల సదస్సును గురించి ప్రస్తావిస్తూ రైతులను, ఉత్పత్తిదారులను విద్యద్వారా సమీకరించి అధికోత్పత్తికి సహాయపడగలమని, గత అయిదారేళ్లుగా ఇందుకు తగిన కృషిజరిగిందని చెప్పారు.

అమెరికాలో నూటికి పదిమంది వ్యవసాయం మీద ఆధారపడుతూ వున్నవారు ఇతరదేశాలకు సప్లయి చేయడానికి వీలుగా తమ అవసరాలనుమించి వ్యవసాయోత్పత్తిని కొనసాగిస్తున్నారనినారించారు. ఇకమన దేశంలో నూటికి 80 మంది వ్యవసాయం మీద ఆధారపడుతూ వున్నా విదేశాలనుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనక తప్పలేదన్నారు. శాస్త్రీయ పరిశోధనల ఫలితాలుమాత్రమే కాక, సంఘబద్ధమైన వసతుల సహాయంకూడా అమెరికా రైతులకు కలదన్నారు. మనం మన గతాన్ని గురించి గర్వపడుతూ వున్నప్పటికి పాత వ్యవసాయ పద్ధతులను వదలిపెట్టడం అవసరమని స్పష్టం చేశారు. కేవలం ఉపన్యాసాలవల్ల లాభం లేదని, ప్రదర్శన పద్ధతులద్వారా ఆధునిక వ్యవసాయరీతుల ఫలితాలు రైతులకు ఆచరణలో చూపాలన్నారు.

ఈ సందర్భంలో వ్యవసాయశాఖ ఏర్పాటుచేసిన ప్రదర్శనాన్ని డాక్టర్ పంజాబ్ రావు దేశముఖ్ ప్రారంభోత్సవంచేస్తూ చక్కగా ఈ ప్రదర్శన ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. ఇలాంటి ప్రదర్శనాల ద్వారా రైతులు కొత్త వ్యవసాయ పద్ధతులను నేర్చుకొనగలరన్నారు.

ఈ మధ్యనే ప్రారంభించిన సహకార రైతుబ్యాంకుని గురించి వివరిస్తూ రైతులకు నిరంతరం సికరమైన రాబడి వుండగుకనక, క్లిష్ట సమయాలలో పరపతి సౌకర్యాలు చూపడానికి గాను ఈ బ్యాంకుని ప్రారంభించారని డాక్టర్ దేశముఖ్ వివరించారు. దీనిలో వాటాలు కొనడంవల్ల రెండు లాభాలు కలవన్నారు. ప్రతి వెయ్యి రూపాయల వాటాలకు ప్రీమియం చెల్లించవలసిన అవసరం లేకుండా వెయ్యి రూపాయల భీమా పట్టా ఇస్తారని, అవసరమైన పరపతి సౌకర్యం కూడా చూపగలరని అన్నారు. ఈ బ్యాంకి మూలధనాన్ని పెంచి పరపతి సౌకర్యాలు పెంచుకొనవలసిన బాధ్యత రైతులమీద కలదన్నారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు రాజాసాగి సూర్యనారాయణరాజు (ఎం. ఎల్. సి) యువక రైతు సంఘం ఎరువుల పంపిణీ బాధ్యత స్వీకరిస్తే తాను సంతోషించగల నన్నారు. జిల్లాపరిషత్తు ఎరువుల పంపిణీ చేయకపోయినా, పంపిణీ ఏర్పాట్లు సరిగా లేనందున, పరిషత్తుకు చెడ్డపేరు వస్తున్నదన్నారు. తమ సంఘానికి ఎరువుల పంపిణీ అవకాశమివ్వాలని చేసిన సూచనను పరిశీలించగలనని మంత్రి శ్రీ దేశముఖ్ చెప్పారు.

అఖిలభారతి యువక రైతు సంఘం కార్యదర్శి శ్రీ నిర్మలేందు బసు ఈ జిల్లాలో జరుగుతున్న కృషి తమ కెంతో సంతోషం కలిగించిందన్నారు. జపాన్ ఇలాంటి సంస్థమహత్తర శక్తిగా తయారైనదని వివరించారు. మనదేశంలో కూడా ఈ సంస్థ అలాగే తయారు కాగలదనే ఆశాభావం ప్రకటించారు.

కాకినాడ సభ్యుడు శ్రీ జి. బి. అప్పారావు ప్రసంగిస్తూ వ్యవసాయపు పంటలకు సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడాన్ని ఉదాహరిస్తూ ఇలాంటి వానివల్ల రైతులు విపరీతమైన నష్టాలు పొందగలరన్నారు. జిల్లాలో బెల్లం మార్కెట్ స్థితి, వ్యాగనుల కొరతను గురించి కూడా వివరించారు.

డాక్టర్ దేశముఖ్ నిన్నను విమానం మీద ఇక్కడకు వచ్చి జిల్లాకలక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రితో కలిసి చోడవరం వెళ్లారు.

పశ్చిమ జర్మనీతో చర్చలకు తూర్పు జర్మనీ సంసిద్ధత

అధ్యక్షుడు ఉల్‌బ్రిట్ ప్రకటన

బెర్లిన్ (తూర్పు), జూన్ 15:— జర్మనీ శాంతి సంధి విషయంలోనూ, పశ్చిమ బెర్లిన్ సమస్యా పరిష్కారానికి పశ్చిమ జర్మనీతో వెంటనే సంప్రతింపులు ప్రారంభించాలని తూర్పు జర్మనీ అధ్యక్షుడు కమ్యూనిస్టు నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రైట్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో సూచించారు.

'ఈ విషయంలో పశ్చిమ జర్మనీలో సంప్రతింపులు జరుపటానికి ఏ క్షణాన అయినా సిద్ధమే' అని జర్మనీ ప్రజాస్వామ్య రిపబ్లిక్ పక్షాన ఆయన ప్రకటించారు.

ఈ సంవత్సరాంతంలోగా తూర్పు జర్మనీతో రష్యా శాంతి సంధిపై సంతకాలు చేసే అవకాశం ఉందా అని ప్రశ్నించగా ఈ ప్రశ్నకు ఈరోజునే జరుగనున్న సమావేశంలో శ్రీ కృశ్చేవ్ సమాధానం చెప్పగలరని ఆయన అన్నారు.

'జర్మన్ శాంతి సంధి నిరాయుధీకరణకన్నా ముఖ్యమైనది. ఇందుపై సంతకాలు జరిగిన తరువాత జర్మనీని తటస్థం చేసే విషయం చర్చించవచ్చు. పశ్చిమ జర్మనీతో సంప్రతింపులు జూన్‌లోనూ, బెర్లిన్‌లోనూ కూడ జరుపవచ్చు. ఇటీవలి సోవియట్ ప్రకటనలో సూచించిన చర్యలు జర్మనులను మళ్ళీ ఒకటి చేయటానికి చివరి అవకాశం' అని శ్రీ ఉల్‌బ్రైట్ అన్నారు.

శాంతి సంధిపై జనవాక్య సేకరణ చేయాలనే విషయంపై కూడ తమ ప్రభుత్వం పశ్చిమ జర్మనీతో సంప్రతించి సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు. 'దాని అర్థం ఉభయ జర్మనీలలో ఎన్నికలు జరుగుతాయి. అవునా అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఉభయ జర్మనీలలోనూ అక్కడి చట్టాలననుసరించి ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు.

పశ్చిమ బెర్లిన్‌తో గల విమాన మార్గాలపై తూర్పు జర్మనీ తన సర్వసత్తా ప్రతిపత్తినిలుపుకోవాలని ఆయన అన్నారు. ఈ విషయంలో పాశ్చాత్యులు తూర్పుజర్మనీతో సంప్రతింపులు జరుపాలని ఆయన కోరారు.

తూర్పు జర్మనీనుండి వచ్చే శాంతి శిబిరాలకొరకు పశ్చిమ జర్మనీలో ఏర్పరచిన సదుపాయ కేంద్రాలను మూసివేయాలని ఆయన అన్నారు. పశ్చిమ బెర్లిన్‌పై ఏవిధమైన సమాధానం కుదురవలన్నా ముందు ఈపని జరుగాలని ఆయన అన్నారు.

పశ్చిమ జర్మనీ పార్లమెంటు తీర్మానం

బూన్, జూన్ 14: జర్మనీ అంతటికీ స్వాతంత్ర్యం కావాలనీ, సోవియట్ రష్యాతోనూ, తిరిగి అన్ని తూర్పు ఐరోపా రాజ్యాలతోనూ శాంతియుతమైన సంబంధాలు ఏర్పరచుకోవాలనీ అభ్యర్థిస్తూ పశ్చిమ జర్మనీ బుండెస్టాగ్ (పార్లమెంటు దిగువసభ) నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పనదేశంలో నూనెగనుల త్రవ్వకానికి తోడ్పాటు

ఇటలీ, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీలలో సంప్రతింపులకు మంత్రి ప్రయాణం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 15: భారతప్రభుత్వ గనులు, నూనె శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడుదయం బయలుదేరి ఇటలీ వెళ్ళారు.

శ్రీ మాలవీయ అక్కడి ప్రభుత్వ నూనె వ్యవహారాల సంస్థలో మన దేశానికి వారినుంచి కావలసిన సహాయం గురించి సంప్రతింపులు జరుపుతారు. కచ్చితప్రాంతంలో నూనె తీసేహక్కు తమకు ఇస్తే మనకు కావలసిన సామాగ్రిని పశ్చిమ జర్మనీ నుండి సేకరించుకోవటాన్ని 94½ మిలియన్ డాలర్లు దీర్ఘకాల వాయిదాపై ఋణమివ్వటానికి ఆ సంస్థ ఇదివరలోనే సుముఖత చూపింది.

శ్రీ మాలవీయతో గనులు, నూనె శాఖ కార్యదర్శికూడా వెళ్లారు. వీరు ఇద్దరూ రోమ్‌లో రోజులపాటువుండి పశ్చిమజర్మనీ వెడతారు. అక్కడ కూడా మూడు సంస్థల వారితో నూనె తీతలతోనూ మనదేశంలో నూనె తీతకానికి సంబంధించిన విషయాలపై సంప్రతింపులు జరుపుతారు.

మెషినరీ అమ్మకము

* దినమునకు 30 టన్నులు, 60 టన్నులు చెరుకును ఆడగల ఖందసారి చక్కెర మిల్లులు,
* పవరుతో పనిచేయు చెరుకు క్రషర్లు,
* ఇచ్చిబియ్యం పాలిషుచేయు కోనులు, మెల్లర్లు, సెపరేటర్లు
* C I పైపులు, స్పేపల్సు.

పూర్తి వివరములకు: చోడే అప్పారావు ఇంజనీరింగు వర్క్సు, పోస్టు బాక్సు నెం. 8, కాకినాడ (ఆంధ్రప్రదేశ్).

ఏరోజైనను ప్రతి రోజైనను ఊరామ్ నందు భుజించుట అనునది ఒక విందు

REGD. TRADE MARK

ఆరోగ్యమే మహాభాగ్యము

బుహారి ఆహారం యెల్లప్పుడు శ్రేష్ఠమైనది.

61 యేండ్ల అనుభవము

నిజముగా మీకు చక్కని బలము, ఆరోగ్యము యిచ్చును.

* రేపు మా ప్రత్యేకాహారములు తిని చూడండి.
* మీకు మీరే నిర్ణయించుకొనగలరు.

ప్రత్యేక ఆహారములు: బిరియాని, ప్రాచ్య, పాశ్చాత్య భోజనపదార్థములు.

బుహారి హోటల్స్

మద్రాసు

ఓరియంట్ నేటి అవశ్యకత

ఆ 'గోపాలుడు' మీకు దివ్యమైన "గీత" సందేశము అందిస్తూ మానవ జీవితమును మరియు ఆలోచనను ఉత్కృష్టము గావించేడు.

"పశువుల కాపరి" పట్టి కర్రి ప్రతి ఇటుంబములో ఆరోగ్యము మరియు ఆనందము కలిగించుటకు దుదికరమైన, పుష్టికరమైన "ఓరియంట్" "గవ్యపానం" అందచేస్తారు.

ఓరియంట్
ప్రతి అవసరమునకు దివ్యమైనది

ఓరియంట్
COWBOY
CONDENSED MILK ORIENT COWBOY BRAND SWEETENED WHOLEMILK CONDENSED FULL CREAM MILK
గడ్డ పాలు
పూర్తి మీగడ గలవి - తియ్యనివి
పేరెంట్ ఏజెంట్లు:
రోక్ డెయిరీ ఫార్మ్, అహ్మదాబాదు
ఏజెంట్లు: రాకెట్ ఏజెన్సీ,
114, అడియప్ప నాయకన్ వీధి, మద్రాసు.
మెసర్సు ఎట్టుమల్లి గోపాలకృష్ణమూర్తి, క్లాత్ బజారు, గుంటూరు.

పత్రధారులకు అందమును, బాధాలను కూర్చునది ఎవరి

అక్షరములో ఎవిటిలు మొదటి అక్షరములవలె మహత్‌లాల్ గ్రుప్ పాస్టిన్‌యాడా ఉన్నత పద్ధతులో మొదటిది. మహత్‌లాల్ గ్రుప్ పాస్టిన్‌లు నాణ్యమైనవి. ధరతో నిమిత్తం లేకుండా, నాణ్యత, అందము కావలసిన పురుషులకు అవి చాలా ఆకర్షణీయముగానుండి, చాలాకాలము మన్నే ప్రత్యేకతను కలవరచును.

ఫైబ్రిక్ & టిక్కీ: రేడియం బనీన్ & ఆర్మైక & కష్టం షేర్

మహత్‌లాల్ గ్రుప్ సైన్ పాస్టినులు నాణ్యము, మన్నిక కలవైన దరలు మాని ప్రతిపోట నాణ్యకైన పురుషుణ ఎన్నుకొంటున్నారు.

తయారుచేయు & హోల్ సైల్ స్టాకిస్ట్ & హోల్ సేలర్ & విక్రయించే

మహత్‌లాల్ గ్రుప్ పాస్టినులు నవనవమైన దరకలవి. అవి మీకు గమనించాలి మహత్‌లాల్ గ్రుప్ మధ్యతరగతి పాస్టినుం దరలు చాలా నవనవమైనవి. అవి ఆకర్షణీయముగానుండి, మన్నికగలిగి సులభముగా ఉతికి, యిస్త్రీ చేయుటకు వీలుగావున్నవి.

తయారుచేయు & సైల్ గ్రుప్ & హోల్ సైల్ వర్తకులు

మహత్‌లాల్ గ్రుప్ పాస్టినులు

న్యూషరాన్ (నాగ్). అహమ్మదాబాద్. న్యూషరాన్, సరియాన్. బ్లాండర్డ్ బొంబాయి. బ్లాండర్డ్ (న్యూఢిల్లీ). బొంబాయి. బ్లాండర్డ్ బేపి. సమాన్ బొంబాయి. సమాన్, (న్యూ యూనియన్). బొంబాయి. సూరత్ కాటన్, సూరత్. మహత్ లాల్ సైన్, కరాచి. గగర్‌బాయి బాద్, కంకర్. ఇండియన్, డైప్పన్. బొంబాయి.

ఎ వన్ పత్రధారులకు అందమును, బాధాలను కూర్చునది ఎవరి

ఎ వన్ పాస్టినులు

ఫ్రాన్సు పశ్చిమ జర్మనీ

ఎ వన్ పాస్టినులు నాణ్యమైనవి. ధరతో నిమిత్తం లేకుండా, నాణ్యత, అందము కావలసిన పురుషులకు అవి చాలా ఆకర్షణీయముగానుండి, చాలాకాలము మన్నే ప్రత్యేకతను కలవరచును.

ఫైబ్రిక్ & టిక్కీ: రేడియం బనీన్ & ఆర్మైక & కష్టం షేర్

ఎ వన్ పాస్టినులు నాణ్యము, మన్నిక కలవైన దరలు మాని ప్రతిపోట నాణ్యకైన పురుషుణ ఎన్నుకొంటున్నారు.

తయారుచేయు & హోల్ సైల్ స్టాకిస్ట్ & హోల్ సేలర్ & విక్రయించే

ఎ వన్ పాస్టినులు నవనవమైన దరకలవి. అవి మీకు గమనించాలి ఎ వన్ మధ్యతరగతి పాస్టినుం దరలు చాలా నవనవమైనవి. అవి ఆకర్షణీయముగానుండి, మన్నికగలిగి సులభముగా ఉతికి, యిస్త్రీ చేయుటకు వీలుగావున్నవి.

తయారుచేయు & సైల్ గ్రుప్ & హోల్ సైల్ వర్తకులు

అట్లాస్ అట్లాస్ అట్లాస్

లవ్-ఓ విటోలా గ్రీన్ టాప్

పద్ధ బహుమతి స్కీము

ATLAS LOVE-O ATLAS VITOLA ATLAS ORANGEETA GREEN TOP

ATLAS SESSENCE

ఫలితములు

1 వ బహుమతి
బి. మోహనీ, దిండిగల్.
2 వ బహుమతి
రవిదత్. జలంధర్ సిటీ.
3 వ బహుమతి
డి. శకుంతల, తిరుచినాపల్లి
4 వ బహుమతి
డి. కుణ్ణుగిడ్, మధురై
5 వ బహుమతి
మాణిక్‌లాల్ గుప్త, కొన్నూరు
6 వ బహుమతి
డాక్టర్ ఎస్. ఎస్. రావు, కోయంబత్తూరు
7 వ బహుమతి
ఆర్. నీలమేఘం, సేలం
8 వ బహుమతి
ఎస్. ఇబ్రహీం, మధురై
9 వ బహుమతి
జి. రామమూర్తి, కుంబకోణం
10 వ బహుమతి
దాదాబాయి కే. చెన్నై, పూనా
11 వ బహుమతి
శ్రీ సంగాని ఫకీర్ సింగ్, అంబాలా కంటోన్‌మెంటు
12 వ బహుమతి
మన్నుగరాణి, కోయంబత్తూరు
13 వ బహుమతి
కనూరి నిర్మల టి. దాబ్లాని, పూనా
14 వ బహుమతి
ఎం. ముత్తుపాండార్, మధురై
15 వ బహుమతి
జి. సుబ్బాయులు నాయుడు, తెనుక్కుపాన్నియార్
16 వ బహుమతి
డాక్టర్. ఎ. బాలసుందరం, మధురై
17 వ బహుమతి
టి. డి. శ్రీనివాసన్, మధురై
18 వ బహుమతి: ఎ. రాజు, లాల్‌గుడి
19 వ బహుమతి
ఎస్. హెచ్. కులదీప్ సింగ్, అంబాలసిటీ
20 వ బహుమతి: శ్రీ వి. కృష్ణమోహన్, మధురై

ప్రకటన

నవంబరు వరకు అట్లాస్ ఎసెన్సు క్రౌన్ కార్కు సెట్లు అన్నియు ప్రోగుచేయుచుండండి. హెచ్చు సంఖ్యలో పై సెట్లు ప్రోగుచేసినవార్లలో వంద మందికి, యింకా కొన్ని బహుమతులు యివ్వబడును. ప్రోగుచేస్తూనే వుండండి. అందువల్ల రలిగే ఫలితములుమీకు ఆశ్చర్యమురలిగిస్తాయి

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ నిజజ్యేష్ఠ శు॥ చవితి
1961 సం॥ జూన్ 17 శనివారం
శు॥ చవితి సా. 6-15; పుష్యమి వ. 9 57; వర్జ్యం రా. 12-25 ల 2-18 కు.
శు॥ పంచమి జూన్ 18 ఆదివారం
ఆ॥ పంచమి రా. 7-51; ఆశ్లేష వ. 1-5; వర్జ్యం రా. 2-38ల 4-26కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరింగిన
తరవర యప్రియము తన మనంబున కగు
కొరతుకు పని సేయకునికి
పరాయణము పరమదర్మపథము కిష్కిన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ నిజజ్యేష్ఠ శు॥ చవితి
శనివారం

ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షపదవి

ఎలాగైతేనేమి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవిని గురించి అస్థిమిత భావం తొలగిపోయింది. గవర్నర్ శ్రీ సచార్ డా॥ ఎ. ఎల్. నారాయణను ఆ పదవికి నియమించారు. అయితే, డా॥ కృష్ణా అనంతరం ఈ పదవిని భర్తీ చేయడానికి ఇంతకాలం పట్టడం, అందులోనూ మొదట నిర్ణయం అయిన అభ్యర్థుల పట్టీలోని ఒకరినే చివరికి నియమించడం చూడగా ఆదిలో ఈ నియామకం విషయంలో ఏర్పడ్డ అభ్యంతరాలే చివరకు నిరభ్యంతర కారణాలుగా మారినట్లు కన్పిస్తున్నది. మొదట శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ గోపాల స్వామి, డా॥ నారాయణ పేర్లు గల జాబితావచ్చినప్పుడు ఆజాబితాను గవర్నరు ఏ కారణాలను పురస్కరించుకొని తిరస్కరించారో ఇప్పుడు, ఐదు నెలల అనంతరం తిరస్కృతమైన అదే జాబితాలోని పేరు ఇప్పుడు అంగీకృతం కావడం కొంత ఆశ్చర్యకారణమే.

కాని ఆంధ్ర విశ్వవిద్యాలయంవంటి ఒక విశిష్ట విద్యాపీఠం పరిపాలనాధికారిని నియమించడం విషయమై ఇంత చరిత్ర నడవడమే శోచనీయం. ఐదు నెలల క్రిందటనే ఈ పని చేసివున్నట్లయితే వ్యవహారం ఈ విధంగా పరిణమించకపోవడమే గాక, ఇంతగా రచ్చకు కూడా ఎక్కేదికాదు. తీరా రచ్చకు ఎక్కినతర్వాత పద్ధతిలోగాని, ఏర్పాట్లలోగాని ఏమన్నా మార్పు వచ్చిందా అంటే అది కన్పించదు. మొదట గవర్నరు (విశ్వవిద్యాలయం ఛాన్సలరు) ఒక జాబితా పనికిరాదు అంటే సెలక్షన్ కమిటీ సభ్యులు తిరిగి అదే జాబితాను పునరుద్ధరించడంలో అర్థం? ఆ జాబితాలోని వ్యక్తులనుగురించి గవర్నర్ అభ్యంతరం చెప్పగా సెలెక్షన్ కమిటీలోని సభ్యులు కొందరు రాజీనామా ఇస్తామని అన్నంతవరకుకూడా పోయినట్లు తెలుస్తున్నది. కాబట్టి పూర్వము ఈ పదవీ వ్యవహారముపై వ్రాసినప్పుడు మేము వీటికి సంబంధించినంతవరకు అఖిలభారతీయమైన జాబితా ఒకటి వుండాలని, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం దానిని తయారుచేయించాలని సూచించివున్నాము. అట్లాకాక ఇంకోవిధంగా ఈ పదవులకు వ్యక్తులను నియమించడం అంటూ పెట్టుకుంటే అది ఎన్ని తగాదాలకు, ఎంతటి రాజకీయాలకు దారి తీస్తుందో ఈ 5 నెలల ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష నియామకం విషయమే తెలియజేస్తున్నది.

ఇంకో విషయం ఏమంటే ఈ నియామకం జరిగే లోగా ఈ పదవిని గురించి రాజకీయ వేత్తలు రకరకాల ప్రచారాలు సాగించే వీలు కూడా కల్గింది. అఖిలభారత స్థాయిలో వున్న పెద్దమనుష్యులనుకూడా రచ్చకులాగిన సందర్భం ఏర్పడింది. ఇవి అన్నీ చూడగా విశ్వవిద్యాలయాల మీద రాజకీయవేత్తల ఆధ్వర్యాన్ని ఎంత త్వరగా తొలగిస్తే అంతమంచిదిగా తోస్తున్నది. ఆ పని జరగాలి అంటే, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఆ మాటకు వస్తే కేంద్ర ప్రభుత్వానికికూడా, విశ్వవిద్యాలయాలపై ఏ విధమైన అధికారం లేకుండా వుండాలి. విశ్వవిద్యాలయాల విషయమై ఒక కమిషన్‌ను ఎట్లాగూ ఏర్పాటు చేశారు గనుక, వాటికి సంబంధించిన అన్ని విషయాలను ఆ సంఘమే చూస్తూ వుండేట్లు ఏర్పాటు చెయ్యడం యోగ్యమని తోస్తుంది. అప్పుడు ఏ వ్యవహారము ఇప్పటి ఈ ఆంధ్ర విశ్వవిద్యాలయం వ్యవహారం లాగా రచ్చకు ఎక్కవలసిన అగత్యం కల్గదు.

ఏమైనా ఈ వ్యవహారం ఇప్పటికైనా తేలినందుకు సంతోషించవలసివుంది. డా॥ నారాయణ కళాశాల అధ్యాపకత్వంలోను, నిర్వహణలోను పేరుగడించుకొని వున్నారు. అయితే కళాశాలలకు శిఖరం వంటిది, కళాశాలలను నడిపించడంలో నాయకత్వం వహించవలసింది అయిన ఒక విశ్వవిద్యాలయాన్ని సంబాళించడంలో వీరు చూపగల ప్రజ్ఞ, ఉపజ్ఞలనుబట్టి నియామకం చరితార్థం కావలసి వుంటుంది. అట్లా చరితార్థం కాగలదనే విశ్వసిస్తున్నాము.

కెన్యాఆఫ్రికన్ పక్షాల సభ్యం

కలహాల స్వస్తికి సంకల్పం

నైరోబీ, జూన్ 16: కెన్యాలోని ప్రధాన ఆఫ్రికన్ పక్షాలు రెండూ అంతరంగిక కలహాలకు ఒక స్వస్తి చెప్పి, ఈ సంవత్సరమే దేశానికి స్వాతంత్ర్యం కావాలని ఒక్కుమ్మడిగా ఒత్తిడి చేయటానికి సంకల్పించుకున్నాయి.

ఉభయపక్షాల నాయకులూ మరలాల్‌లో నిర్బంధవాసం గడుపుతున్న జాతీయ నాయకుడు జోమో కెన్యాటాను కలుసుకొని వచ్చిన తర్వాత రాత్రి ఈ సంగతిని ఒక సమష్టి ప్రకటన ద్వారా వెల్లడించారు.

శ్రీ కెన్యాటాను వెంటనే విడుదల చేయవలెనని ఒత్తిడి చేయటానికీ, కెన్యా ఆఫ్రికన్ డెమొక్రాటిక్ యూనియన్ ప్రభుత్వంలో ఉండటానికీ కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ పలుపలే ఉండటానికి గూడా వీరు ఏకగ్రీవంగా అంగీకరించారు.

శ్రీ కెన్యాటా కోరికపైనే ఈరెండు పక్షాలవారూ సల్పి ఇవ్వాళే ఆయనను కలుసుకొన్నారు. ఆయన అభ్యంతరాలు సమాలోచనలు జరిపి, ఈ ఒప్పందాలకు వచ్చారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న డెమొక్రాటిక్ యూనియన్ ప్రతినిధులకు ప్రధాని ఎన్గలా నాయకత్వం వహించారు. నేషనల్ యూనియన్ ప్రతినిధులలో దాని అధ్యక్షుడు గిచురూ, ఉపాధ్యక్షుడు ఒడింగా, కార్యదర్శి ఎంబోయా ప్రభృతులు ఉన్నారు. వీరంతా రాత్రే తిరిగి యిక్కడికి వచ్చారు. వీరంతా మరోసారి మరలాల్ వెళ్ళి శ్రీ కెన్యాటాను కలుసుకోవచ్చునని తెలిసింది.

ముద్రణా పరిశ్రమ

పరిశీలక బృందం

మద్రాసు, జూన్ 15: ముద్రణా పరిశ్రమ అభివృద్ధి పరిశీలక బృందం సభ్యులు నేటి మధ్యాహ్నం మద్రాసులోని ప్రాంతీయ ముద్రణ పాఠశాలను సందర్శించి పాఠశాలలోని వివిధ విభాగాలను రెండు గంటల కాలం పరిశీలించారు.

మంచాల గ్రామానికి విద్యుద్దీపాలు

కేంద్రమంత్రి శ్రీ దాతార్‌చే ప్రారంభోత్సవం

ఆదోని, జూన్ 12: కేంద్రప్రభుత్వం దేశీయ వ్యవహారాలశాఖమంత్రి శ్రీ బి. ఎన్. దతార్ ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను విరివిగా చేర్పించవందుకు విచారాన్ని ప్రకటించారు. యువకులు శిక్షితులై దేశాభివృద్ధికి కృషిచేయాలనీ చెప్పాను.

ఎమ్మిగనూరునుంచి శ్రీ దతార్ సాయంకాలం ఇక్కడికి వచ్చారు. శ్రీయుతులు గోరా సుబ్బరాయశెట్టి, ఈరణ్ణ కె. హనుమంతిప్ప, గురుసిద్ధప్ప ప్రభృతులు ఆయనకు స్వాగతమిచ్చారు.

మంత్రి శ్రీ దతార్ ఎమ్మిగనూరులో హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. సభికులు లోకసభ సభ్యులు శ్రీ టేకూరు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన వహించారు. పద్మశ్రీ మూచాన సోమప్ప కేంద్రమంత్రి శ్రీ దతార్‌కు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీగార్లకు స్వాగతం చెప్పారు. పంచాయతీబోర్డు, పంచాయతీ సమితి తరపున శ్రీయుతులు ఎం. శివణ్ణ, కె. హనుమంతరెడ్డి స్వాగతపత్రాలు సమర్పించారు. పాలకుర్కకు శ్రీ సంజీవయ్య పథనమందిరానికి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ శివణ్ణ వందన సమర్పణతో సభ ముగిసింది.

మంత్రాలయగ్రామంలో 11 వ తేదీ రాత్రి విద్యుద్దీపాలకుమంత్రి శ్రీ దతార్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎం. సోమప్ప దీనికి అధ్యక్షతన వహించారు. పంచాయతీ తరఫున శ్రీ ఎం. జి. కర్మ వినతిపత్రం సమర్పించారు.

శాసనసభ్యులు శ్రీ టి. జి. తిమ్మయ్య హెచ్. వెంకటేశ్వరరావు, ఎన్. ఎన్. విఠల్ రావు, హెచ్. సత్యనారాయణరావు గారలు యాత్రీకుల వసతి గృహాలకు ప్రభుత్వ సహాయం కోరారు: స్థానిక అలయాన్నికూడా సతీ సమేతంగా శ్రీ దతార్ సందర్శించారు.

రేపల్లెలో విద్యుద్దీపాలు

విద్యుచ్ఛక్తి శాఖపై పురపాలక సంఘ తీర్మానం

రేపల్లె, జూన్ 11: రేపల్లె పురపాలక సంఘ ప్రాంతంలో సుమారు 150 వీధి విద్యుద్దీపాలు బల్బులు పగిలిపోయి నెలరోజులనుంచి వెలగడంలేదు. కొత్త బల్బులు వేయమని పురపాలక సంఘంవారు విద్యుత్ శాఖ ఇంజనీర్లను ఎన్నిదఫాలు కోరినా ఇంతవరకూ వారెలాంటి చర్య తీసుకొనలేదు. దీపసౌకర్యంలేక, వీధులు చీకటిగా వుంటున్నందున రాత్రిపూట ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, విద్యుత్‌శాఖ చేస్తున్న ఆలస్యానికి తాము విచారిస్తున్నామని, వెంటనే కొత్త బల్బులు వేయించాలని విద్యుత్ శాఖను కోరుతూ పురపాలక సంఘంవారు మొన్న జరిగిన అత్యవసర సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి శ్రీ నేతి వెంకటరమణ అగ్యక్షతన వహించారు.

పురపాలకసంఘ సభ్యుల పనితీరాలు మూడునుంచి అయిదేళ్లకు పెంచాలని కూడా తీర్మానించారు.

రైతు సంఘాలకు రాజకీయాలు తగవు

కేంద్రమంత్రి శ్రీ దేశముఖ్ సలహా: పొలాకీలో కృషిక్ భవన్ ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, జూన్ 15: కేంద్ర వ్యవసాయశాఖలో మంత్రి డాక్టర్ పంజాబురావు దేశముఖ్ మొన్న సాయంకాలం పొలాకీలో కృషిక్‌భవన్ ప్రారంభోత్సవంచేస్తూ రైతు సంఘాలోకి రాజకీయాలను ప్రవేశపెట్టరాదని సలహా చెప్పారు. కృషిక్‌భవనాలు రైతుల కార్యకలాపాలకు దేవాలయాలుగా వుండాలన్నారు. శ్రీ కాకుళం రైతులకు కేంద్రబ్యాంకి స్థాపనలో తగిన సహాయం చేయగలనని వాగ్దానంచేశారు.

పొలాకీలోనే ముందుగా దీని ఏర్పాటు జరిగింది. శ్రీ సాలా సీతారామస్వామి అగ్యక్షతన వహించాగా పరిషట్ పండితుడులో బహుమతి పొందిన శ్రీ కైల సుబ్బయ్యనాయుడు స్వాగతం చెప్పారు.

రాత్రికి నరసన్నపేటలో జరిగిన సభలో శ్రీ దేశముఖ్ ప్రసంగించారు. జిల్లా కాంగ్రెసు అగ్యక్షుడు ఎల్. ఎల్. దాస్, శ్రీ టి. రాఘవదాస్, శ్రీ సుబ్బన్నాయుడు ప్రభృతులు శ్రీకాకుళం జిల్లాలోను ఆంధ్రప్రదేశ్ అంతటనూ యువక రైతుసంఘాలను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని వివరించారు.

నిన్నను శ్రీ దేశముఖ్ శ్రీకాకుళంలోని ఆనందనిలయంలో జరిగిన శ్రీకాకుళంజిల్లా సాంఘిక సేవకుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ సంఘాలు ప్రజలకు నిజమైనసేవ చేస్తున్నవన్నారు. పిల్లలకు చక్కనిపద్యాలుచెప్పి దవడం నేర్పాలని, విదేశాలలోకూడా పద్యాలు, ప్రసంగాలు విని అలవాటుకలదని చెప్పారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒకరకమైన మతం, పూజ అవసరమంటూ అమెరికనులకు తప్పనిసరిగ చర్చికివెళ్లే అలవాటు కలదన్నారు. శ్రీ దేశముఖ్ పిల్లలకు వస్త్రాలు పంచిపెట్టారు.

అంతకుముందు శ్రీ బి. ఎస్. శాస్త్రి, కాకుళంజిల్లా సేవాసమితి కార్యదర్శి స్వాగతం సమర్పిస్తూ సేవాసమాజం, రెడ్‌క్రాస్, హిందూ కుష్ఠునివారణ సంఘం, జిల్లా సంక్షేమసంఘం, ప్రేమసమాజం, టి. బి. సంఘం, యువక రైతుసంఘం కార్యకలాపాలను వివరించారు. కలక్టరు శ్రీ జి. హన్సారీ సేవాసమాజం అగ్యక్షులు అగ్యక్షతన వహించారు. శ్రీ పి. ఎస్. అచార్య అభివందనాలు చెప్పారు.

బీహార్‌లో వరదలు

20 గ్రామాల ముంపు

పాట్నా, జూన్ 14: వారాంతం నుండి భారీవర్షాలు కురుస్తున్నందున ఫల్గు, తిర్జని నదులు గట్టు పొర్లి ప్రవహిస్తున్నవి. గయజిల్లాలో 20 గ్రామాలకు పైగా ముంచివేయబడినవని గయనుండి వేడిక్కడికి వార్తలందాయి.

ఫల్గునదిలో నిన్న ఒక చాకలి వాసితో సహా ఇద్దరు కొట్టుకపోయారు.

నర్మదానది వరదలు

10 అంగళ్లు ప్రవాహంపాలు

జబ్బల్‌పూర్, జూన్ 14: జూన్ 11 న జబ్బల్‌పూర్, మండ్ల, పరిసరి ప్రాంతాలలో సంభవర్షం కురిసి నర్మదానది ఉప్పొంగింది. జబ్బల్‌పూర్‌లో 2½", మండ్లలో 8 అంగుళాల వర్షం కురిసింది.

జూన్ 12 వ తేదీ ఉదయం నర్మదలో అకస్మాత్తుగా వరదలువచ్చి నరసింగపూర్‌కు 20 మైళ్ళదూరంలోని ఒక గ్రామానికి చెందిన 10 అంగళ్లు కొట్టుకపోయాయి.

4 మంది బదరీనాథ్ యాత్రికుల దుర్మరణం

రెండు బస్సు ప్రమాదాల ఫలితం

లక్నో, జూన్ 15: గత 4 దినాలలో సంభవించిన 2 బస్సు ప్రమాదాలలో బదరీనాథ్ వెళుతున్న 44 మంది యాత్రీకులు మరణించారని వేడిక్కడికి టెలిఫోన్‌ద్వారా వర్తమానమందింది.

చమోలీ జిల్లాలోని పిపల్‌కోటికి రెండుమైళ్లలో మొదటి బస్సు ప్రమాదం సంభవించింది. 29 మంది యాత్రీకులను తీసుకవెడుతున్న ఈ బస్సు కొన్ని మూర అడుగుల ఎత్తునుండి అలకనందనదిలోకి పడిపోయింది. ప్రమాదానికి ముందు బస్సును నిలిపి డ్రైవరు, క్లీనరు ఇంజన్‌ను పరీక్షిస్తుండేవారు. క్రింటు సీటులో కూర్చునివుండిన ప్రయాణీకుడు ప్రమాదవళాత్తు "క్లచ్"మీద కాలువేయగా బస్సు వెనక్కు పరుగెత్తి ప్రమాదం సంభవించినదని తెలుస్తున్నది. బస్సుదిగివుండిన డ్రైవరు, క్లీనరు ప్రాణాలు దక్కాయి.

ఈ దుర్ఘటన జరిగిన వెంటనే నదిలో యాత్రీకుల శవాలు కొట్టుకపోవటం చూచానని ఒకరు చెప్పారు.

బదరీనాథ్ యాత్రి వెళుతున్న ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణారావు ప్రమాదస్థలాన్ని చూచారు.

గత ఆదివారం రుద్రప్రయాగవద్ద రెండవ బస్సు 150 అడుగుల లోతు కొండచరియలోపడి 15 మంది యాత్రీకులు మరణించారు.

గంటకు 6¼ వేల అక్షరాల కూర్పు

మాస్కో, జూన్ 14: హిందీ, బెంగాలీ, మరాఠీ, ఉర్దూ, పర్షియన్, పుస్తు, అరబిక్, భాషలకు సంబంధించిన అక్షరాలను, 7 గంటలలో 45 వేలు చొప్పున కూర్పుగల ఒక ఆటోమేటిక్ యంత్రాన్ని లెనిన్‌గ్రాడ్ యంత్రనిర్మాణశాలలో రూపొందించారని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఇంతకు మునుపు ఈ భాషలలోని అక్షరాలను కార్మికులు స్వయంగా కూర్పుచేయవలసి వచ్చేది. యూరపియన్ భాషలకు కూడా ఈ యంత్రాలను వాడవచ్చునట.

"పంచ్" చేయబడిన టేపును ఈ టైప్-సెటింగ్ యంత్రంలో జోనపటం ద్వారా కావలసిన విధంగా "క్యాస్టింగ్" జరుగుతుందని టాస్ వివరించింది.

పొరుగుల సర్దుబాటుకు పాక్, ఆఫ్ఘనిస్తాన్ల కృషి

అంతరంగిక సమాలోచనలు జరుగుతున్నట్లు పాకిస్తాన్ విదేశాంగమంత్రి వెల్లడి

రావల్పిండి, జూన్ 15: పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ల మధ్య అంతరంగిక సమాలోచనలు జరుగుతున్నవనీ, అయితే వాటిని గురించి అప్పుడే ఏమీ చెప్పటానికి వీలు లేదనీ పాక్ విదేశాంగమంత్రి మంజూర్ కాదిర్ ఇవ్వాళ అన్నారు.

ఈ రెండుదేశాల మధ్యా స్నేహయుతి, సోదరభావపూరిత సంబంధ బాంధవ్యాలు నెలకొల్పటానికి చేసే ఏపనినైనా పాకిస్తాన్ హర్షిస్తుందని ఆయన అన్నారు.

పాక్ అగ్యక్షుడు అయూబ్‌ఖాన్, ఆఫ్ఘనిస్తాన్‌రాజు జహీర్ త్వరలో కలుసుకోగలరని వెలువడ్డ ఒక వార్తపై వ్యాఖ్యానిస్తూ శ్రీ కాదిర్ ఈమాటలు అన్నారు.

పాక్ అగ్యక్షుడు అయూబ్‌ఖాన్, ఆఫ్ఘనిస్తాన్‌రాజు జహీర్ త్వరలో కలుసుకోగలరని వెలువడ్డ ఒక వార్తపై వ్యాఖ్యానిస్తూ శ్రీ కాదిర్ ఈమాటలు అన్నారు.

అఫ్ఘనిస్తాన్‌రాజ్యం, ప్రధానీకాబూల్‌లోని పాకిస్తాన్ రాయబారితో ఈ మధ్య చాలాసార్లు సమాలోచనలు జరిపారనీ, తర్వాత ఆ రాయబారి రావల్పిండి వచ్చారనీ, పాకిస్తాన్‌తో పేచీని సర్దుబాటు చేసుకోవాలనే హామీను అఫ్ఘన్ అధికారులు వెల్లడించినట్లు తెలిసిందనీ నేడిక్కడా ఒక పత్రిక ప్రచురించింది.

ఈ రెండుదేశాలకూ, ఘనిస్తాన్ సమస్యకారణంగా, పుష్కరం పైచిలుకు నుంచీ ఎడముఖం పెడముఖంగా వుంటోంది. ఇటీవల పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో బాంబులు వేయటంతో పరిస్థితి పట్టుగడ్డివేస్తే భగ్గుమనేటట్లుగా పరిణమించింది.

ఆల్జీరియా సమస్య:

ఫ్రెంచి సేనల పోరు విరమణ మరొకనెల పొడిగింపు

దేశవిభజనకు పారిస్ యత్నిస్తున్నదట

పారిస్, జూన్ 15: వచ్చే మంగళవారంతో అల్జీరియాలో అంతం కావలసిన యుద్ధవిరమణ ఉత్తరువును ఒక నెల రోజులపాటు వాయిదా వెయ్యడానికి ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

మే 20 న ఎలియన్‌లో అల్జీరియా జాతీయవాదులతో శాంతి సంప్రతింపులు ప్రారంభమైనప్పుడు ఫ్రాన్సు తనకు తానుగా అల్జీరియాలో నెలరోజుల పాటు సమర చర్యలను నిలిపివేసిన విషయం పాఠకులకు విదితమే.

క్రిందటి మంగళవారంనాడు ఎలియన్ చర్చలు వాయిదా పడినప్పటికీ సమర చర్యల విరమణ ఉత్తరువును పొడిగించేందుకు ఫ్రెంచి మంత్రివర్గం నిర్ణయించింది. మంత్రివర్గ సమావేశానికి అగ్యక్షుడు జనరల్ డిగాల్ అగ్యక్షతన వహించారు.

రాజకీయ ఖైదీలను, ఇతర నిర్బంధితులను విడుదలచేసే కార్యక్రమాన్ని కొనసాగించేందుకు కూడా నిర్ణయమంత్రివర్గం నిర్ణయించింది. పూర్వపు నిర్ణయం ప్రకారం జూన్ 20 కి 6000 మందిని విడుదల చెయ్యవలసి వున్నది.

ఫ్రెంచి సేనలు తిమపై దాడి జరిగితే విజృంభించేందుకు, ఘోర హింసాకాండ జరిగితే ప్రతిఘటించేందుకు సంపూర్ణ స్వేచ్ఛపొందివుంటవని సేనలు వెలువడిన అధికార ప్రకటనలో కలదు.

అల్జీరియా విభజన, సహారా సమస్య

పారిస్, జూన్ 16: నిన్న తెల్లవారుజామున ఇక్కడ మితవాదపక్షంవారి లోని విరోధివాదుల ఇళ్ళను 200 మందికి పైగా పోలీసులు సోదా చేసినట్లు విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది. దేశీయాంగశాఖ భవనాలముందు రక్షకుల సంఖ్యను పెంచారు. కారణం తెలుపలేదు.

ఎలియన్ చర్చల రద్దుపై వివరణ

బెల్గ్రేడ్, జూన్ 15: అల్జీరియా విభజనకు ఫ్రాన్సు చేసిన బెదరింపు సహారా నిక్షేపాలు సమస్య ఎలియన్ చర్చల రద్దుకు కారణాలని అల్జీరియా విప్లవప్రభుత్వప్రతినిధి శ్రీ ఎ. చాంబెర్లీ నిన్న నిక్కడ వెల్లడించారు.

సమితిలోని ఆసియా, ఆఫ్రికారాజ్యవర్గ సభ్యులకు ఆయన అందజేసిన ఒక పత్రికలో అల్జీరియాలోని యూరోపియనులకు రాజ్యాంగబద్ధ రక్షణలు కోరుతున్న రక్షణలు విమర్శించబడినవి.

మితవాదుల ఇళ్ల సోదా

పారిస్, జూన్ 16: నిన్న తెల్లవారుజామున ఇక్కడ మితవాదపక్షంవారి

చెరకు ధరలు

అగ్రమంత్రి

కేంద్రం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

కోయంబత్తూరు, జూన్ 16: కోయంబతూరుజిల్లా చెరకు పండించేవారి సంఘం కేంద్ర దేశీయవస్తువుల ఉపమంత్రి శ్రీయుత వయోలెట్ ఆల్వాకు నేడొక మెమొరాండం సమర్పిస్తూ చెరకుధరలు పడిపోకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పందిదార్ మిల్లులలో చెరకు పండించేవారికికూడా షేర్లు మంజూరు చెయాలని ఈ సంఘం అభ్యర్థించింది.

జుల్మానాలుచెలించక పోతే ఉరి శిక్ష

దక్షిణ కొరియాలో మరొక చండశాసనం అమలు

సియోల్, జూన్ 15: సర్వాధికార మండలి విధించే జుల్మానాలను చెల్లించకుండా తప్పుకో ప్రయత్నించేవారికి ఉరి శిక్ష విధించటానికి దక్షిణ కొరియాలో నిన్న ఒక కొత్త చండశాసనం అమలుజరిపారు.

గడచిన 8 ఏండ్లలో అక్రమంగా డబ్బు కూడబెట్టకున్న వ్యాపారులకూ ఉద్యోగులకూ తీవ్రశిక్షలు విధించటానికి కూడా ఈ శాసనం సాధకమిస్తోంది. అట్లా కూడబెట్టిన డబ్బు యావత్తూ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. పైన అపరాధం చేసినవారికి జుల్మానాలు, కఠిన ఖైదు శిక్షలూ విధిస్తారు.

ఆస్తిపాస్తుల వివరాలను రహస్యముగావుంచి వాటిని ఇతరులకు దఖలు పరిచే కొంగపత్రాలు సృష్టించి జుల్మానాలనుంచి తప్పుకొన చూసేవారికి కూడా మరణశిక్ష విధిస్తారు.

ఈ సందర్భంలో దర్యాప్తులు జరిపి, శిక్షలు విధించేందుకు 7 గురు సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పరుస్తారు.

లేఖలు

పాఠ్యగ్రంథాల సప్లయి

ఆర్యా, జాతీయం చేసిన పాఠ్యగ్రంథాలు విద్యార్థులకు సప్లయి చేయడంలో తిరిగి ఆలస్యం కోగల అనుభవాన్ని మేము ఆందోళనతో గమనిస్తున్నాము. కొన్ని సందర్భాలలో సవరించిన పరుకు ఆలస్యం జరిగిన ఉదాహరణలు గతంలో వున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం తలపెట్టిన ఏర్పాటుకూడా ఆలస్యం చేసేదిగానే వుంది. దీని ప్రకారం జిల్లా పరిషత్తు ముందుగా అన్ని సమితులు, హైస్కూల్సునుంచి ఇండెంటులు పొంది, మొత్తం జిల్లా ఇండెంటును రాష్ట్ర సప్లయి సంస్థకు పంపాలి. దానినుంచి అవి రాగానే జిల్లా పరిషత్తువారు ప్రతి హైస్కూల్‌లోను, సమితిలోను అదనపు సిబ్బందినిపేసి, పుస్తకాల సప్లయి అదనపు ఖర్చు, మరింత అలస్యం తప్పనిసరి. ఈ ఆలస్యంవల్ల విద్యార్థులకు నష్టం తప్పదు కనక అదనపు సిబ్బంది, సత్వాధికారంతోకూడిన రాజకీయమైన స్థానిక పంపిణీసంస్థ నియామకం, సమితి ఇండెంటులు వగైరాలు విరమించాలని, బాగా ఆలోచించినమీదట మేము సూచిస్తున్నాము.

ఇంతేకంటే, స్థానిక వ్యాపారులకు, స్థానికావసరాలనుబట్టి, పాఠ్యమీద ఇండెంటులు పెట్టకోనే అవకాశమివ్వవచ్చు. ధరలు, లాభాలుస్థిరపరిచివచ్చు. పాఠ్య సప్లయిదాగు స్థానికంగా విక్రయించేటట్లు చేయవచ్చు. దీనివల్ల వికేంద్రీకరణ పద్ధతిలో, ఆలస్యం లేకుండా క్రమబద్ధమైన ధరలకు అవసర సమయానికి విద్యార్థులకు, పాఠశాలలకు పాఠ్యగ్రంథాలుఅందుబాటుకాగలవు.

గొరు లచ్చన్న (ఎం. ఎల్. ఏ.),
సి. హెచ్. పరశురామానాయుడు,
(ఎం. ఎల్. సి.)

* * *

రైళ్లకు అలారంగొలుసులు

ఆర్యా, రైళ్లలో అలారం గొలుసులు తీపివేయడం అందరినీ ఆందోళన పరుస్తున్నది. ఈ గొలుసులు లేనందునే ఈ మధ్యనే ఇద్దరు ప్రముఖవ్యక్తులు ప్రమాదానికి గురైనారని తెలుసుకున్నాం. ఈ గొలుసు లాగడం సరైన పరిస్థితులలో కాకుండా దుర్వినియోగ మౌతున్నదనే నెపంతో రైళ్ళనడకలస్యం చేస్తున్నవని ఇలా చేశారు. కాని దాని దుర్వినియోగం జరగకుండా జరిమానాను హెచ్చించారు. పోతే రైళ్లు ఎలాగూ ఆలస్యంగానే నడుస్తున్నవి. కనుక జరుగుతున్న ధన ప్రాణ నష్టాలదృష్ట్యా తిరిగి అలారం గొలుసులు పెట్టడం మంచిది.

(మాచ్‌ఖండ్) ఎం. బి. సన్యాసయ్య,

* * *

బందరు బస్సుల ఆలస్యం

ఆర్యా, గత పదిరోజులుగా మద్రాసు పత్రికలు విజయవాడనుంచి బందరుకు బస్సులమీద రాబటంలో విపరీతమైన ఆలస్యంజరిగి మధ్యాహ్నం 2 గంటలకు బందరు చేరుతున్నాయి. ఈ విధంగా ఆలస్యంగావచ్చే పత్రికలన్నీ మద్రాసుకు చెందినవే. అసలు ఈ పత్రికలు ఉదయం 6 లేక 6-30 గంటలకే విజయవాడ బస్సుస్టాండుకు వచ్చి పడేవుంటున్నా, బస్సులవారు మాత్రం తమ వీలునుబట్టే గవాణా చేస్తున్నారని, అసలు విజయవాడనుంచి బందరువచ్చే బస్సులు నిర్ణీతసంఖ్యలో లేనందున సకాలంలో బయలుదేరటంలేదని, దీని ఫలితమే పత్రికలు బందరు చేరటం ఆలస్యం అవటం అని తెలుస్తున్నది. రెండేసి గంటలకు ఒక్క బస్సు విజయవాడ వైపునుండి బందరు వస్తున్నవి. కనుక దీనివిషయమై అధికారులు తక్షణ చర్య తీసుకొన ప్రార్థన.

(బందరు) ఒక పాఠకుడు.

* * *

వెనుకబడినతనం అంటే?

ఆర్యా, మన రాష్ట్రప్రభుత్వము వెనుకబడిన జాతులకు, షెడ్యూల్డు కులములకు, తెగలకు విద్యానిమయములో ఇతోధిక సౌకర్యములు కల్పించుటయే గాక ఉద్యోగముల చిచ్చులలోగూడ వారికి కొన్ని సీట్లు ప్రత్యేకించి ప్రాధాన్యము నిచ్చుచున్నది. డెకాంబరు నెలలోని ఉత్తరువునను సరించి రిజర్వేషన్లు గూడ చేయుచున్నది. అభ్యర్థికి ప్రమోషన్స్‌లోగూడా తక్కువ సర్వీసుగల వారికి ముందుగా ప్రమోషన్ ఇచ్చుచున్నది. ఇది సమర్థనీయముగాదు. వెనుకతరువునను సరించి అగ్రజాతులగ భావించబడుతున్నవారు ఇంకను అణగద్రొక్కబడుచున్నారు. వెనుకబడిన జాతులవారికి విద్యాసౌకర్యములు హెచ్చుగా కల్పించుట మంచిదేకాని ఉద్యోగ విషయములోగూడ వారికి కొన్ని సీట్లు ప్రత్యేకించుట, రిజర్వు చేయుట న్యాయముగాదు.

అసలు వెనుకబడిన జాతులవగా ఎవరు? గుజరాత్‌లోను, మహారాష్ట్రలోను ఆర్థికముగా వెనుకబడిన వారిని వెనుకబడిన జాతులగా నిర్ణయించగా మన రాష్ట్రప్రభుత్వము కులము పరిశీలించి వెనుకబడిన జాతులను నిర్ణయించి వారికి ఆర్థికముగా ఉద్యోగములిచ్చుట సమంజసమని విషయము. కులము పరిశీలించి వెనుకబడినతనము నిర్ణయించుట సంఘములో కులతత్వమును పోగొట్టుటమాని వృద్ధిచేయగలదు. అగ్రజాతులలో ఆర్థికముగా వెనుకబడిన తెలివిగల విద్యార్థులెందరు లేరు? వీరికి ప్రభుత్వము వారు షెడ్యూల్డు కులములకు చేసిన సహాయములో వాల్గవవంతుగూడ చేతులేదే ఉద్యోగము లిచ్చుటలో గూడ ప్రభుత్వము పక్షపాతముజూపి ఈ విధముగా అగ్రజాతులవారి పరగద్రొక్కుట అన్యాయమని చెప్పక తప్పదు. ఇది సవరించి ప్రభుత్వము వారు కులప్రసక్తిని వదలి ఆర్థికముగా వెనుకబడిన వారినిమాత్రమే వెనుకబడిన జాతులక్రింద లెక్కించి వారికి హెచ్చుగా వి

జూరిక్‌లో లావోషియన్ అధినాయకసభకు సన్నాహాలు

బౌన్‌ఓమ్ రాక: చర్చలపై ఆశాభావం

జూరిక్, జూన్ 16: శనివారంనాడు ఇక్కడ ప్రారంభం కానున్న లావోషియన్ అధినాయక సమావేశం ఫలప్రదం కాగలదనే తా నాశిస్తున్నానని లావోస్ మిత్రవాదపక్ష ప్రధాని బౌన్‌ఓమ్ రాకుమారుడు నిన్న నిక్కడ పేర్కొన్నారు.

లావోస్ తటస్థ విధానవర్గ నాయకుడు సౌవన్న ఫౌమాతోను, కమ్యూనిస్టు అభిమాన పక్షమైన పథెట్ లావో నాయకుడు సౌఫువాంగ్‌తోను శనివారం నుంచి సంభాషణలు జరిపే నిమిత్తం నిన్న నిక్కడకు వచ్చిన బౌన్‌ఓమ్ విలేకరులతో ముచ్చటిస్తూ విదేశీయుల జోక్యంవల్ల నే లావోస్‌లో విషమ పరిస్థితి ఏర్పడిందన్నారు.

లావోస్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోబోమని జెనీవా సమావేశపథలో పాల్గొంటున్న 14 దేశాలు ప్రతిన చేసినట్లయితే భవిష్యత్తులో ఎట్టి సంఘర్షణలకు ఆస్కారం వుండబోదన్నారు.

అమెరికా ఆరోపణ

జెనీవా, జూన్ 16: క్యాంగ్ కాంగ్ నుంచి విమానాలలో రష్యా నేటికీ లావోస్‌లో నిత్యరుసుబాటు దారులకు సప్లయిలు అందజేస్తూ వున్నదని, ఉత్తర వియత్‌నామ్ ఇందుకు తోడ్పడుతున్నదని నేడిక్కడ లావోస్ మహాసభలో అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ అవెరెల్ హారిమన్ ఆరోపించారు.

వారంగోలు ప్రతిం పడాంగ్‌పై దాడి జరిగినప్పుడు వియత్ మిన్ దళాలలో కనీసం రెండు కంపెనీలు పాల్గొన్నవని కూడా ఆయన అన్నారు.

సంఘం నివేదిక

జెనీవా, జూన్ 16: పడాంగ్‌లో ఇటీవల జరిగిన సంఘర్షణలు మే మూడవ తేదీన యుద్ధ విరమణ ప్రకటించబడిన నిమ్నట జరిగిన అతి తీవ్ర స్థానానికి సంబంధించినవిగా అంతర్జాతీయ యుద్ధ విరమణ సంఘం తన నివేదికలో పేర్కొన్నట్టు నేడిక్కడ అధికారిత్యా వెల్లడించబడింది.

ఈ సంఘర్షణ మిన్నహాయిస్తే లావోస్‌లో మొత్తంమీద యుద్ధవిరమణ సమంగా అమలు జరుగుతున్నదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అయితే ఆయుధాలను ఇంకా అభివృద్ధి పరచేందుకు అవకాశం కలదన్నది.

ఆయుధాలకు ఆస్కారంకల్పించే శాలను [illegible] సందర్శించదలచిన అభ్యర్థనను విరమించింది.

జూన్ 13 వ తేదీన సిద్ధపరచిన ఈ నివేదిక యొక్క పాఠం నేడిక్కడ వెల్లడి చెయ్యబడింది.

కాసా సుబ్బారావు మృతి: డా॥ కేస్కర్ సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 16:—

శ్రీ॥శ్రీ॥ శ్రీ కాసా సుబ్బారావు ప్రముఖ జర్నలిస్టు. ఆయనలాంటి వ్యక్తి అరుగు. ఇండియన్ జర్నలిజంలో ప్రమాణ సాంప్రదాయాలను నెలకొల్పిన వారిలో శ్రీ సుబ్బారావు ఒకరు. గత రెండు దినాలలో ప్రముఖులైన భారత మాత పుత్రులు యిద్దరిని—శ్రీ సుబ్బారావు, డా॥ కె. యస్. కృష్ణన్‌లను కోల్పోవటం నిజంగా అత్యంత విషాదకరం" అని కేంద్ర బ్రాడ్‌కాస్టింగ్, సమాచారశాఖల మంత్రి డా॥ బి. వి. కేస్కర్ పేర్కొన్నారు.

శ్రీ అల్లూరి సంతాపం

"శ్రీ కాసా సుబ్బారావు ప్రముఖ జర్నలిస్టు ఆయన మృతి దేశానికి, ముఖ్యంగా పత్రికారంగానికి, తీరని నష్టము. శ్రీ సుబ్బారావు ప్రముఖులు, నిర్భయ విమర్శకులు, ప్రజాస్వామ్యానికి పాటుపడినవారు. వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వకంగా నా సానుభూతి తెలియజేస్తున్నాను" అని ఆంధ్ర ప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘ అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు సంతాపదేశంలో పేర్కొన్నారు.

శ్రీ ఎ. కాశేశ్వరరావు

"శ్రీ కాసా సుబ్బారావు నిర్యాణము దక్షిణ హిందూదేశ ప్రజలకు తీరని నష్టము. శ్రీ సుబ్బారావు సురణవార్త నాకు చాలా విభ్రాంతి కల్గించింది. ఆయన చాలా అనుభవజ్ఞుడైన జర్నలిస్టు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. ఆయన నిస్సందేహ (పతిభాసంపన్నుడు." అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు సంతాప సందేశంలో పేర్కొన్నారు.

ఫలక్‌నుమా-బొలారం సెక్షన్‌లో ఆదివారం 8 రైళ్ళు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 15: ఫలక్‌నుమా-సికింద్రాబాదు-బొలారం సెక్షన్‌లో జూన్ 16 నుంచి ఆదివారం ఎనిమిది రైళ్ళు నడుస్తున్నాయి. ఈ సెక్షన్ రాకపోకలు ఎక్కువయినందువల్ల అదనపు రైళ్ళను వేశారు.

ఎన్నికల పద్ధతి మారాలి

పోలైనఓట్ల నిష్పత్తిలో స్థానాలు: అజయ్‌ఘోష్ సూచన

బెంగుళూరు, జూన్ 15: ప్రస్తుత ఎన్నికలవిధానాన్ని మార్చి, పోలైన ఓట్ల నిష్పత్తిలో ప్రతిపాదికి స్థానాలు లభించే ప్రాతినిధ్య వ్యవస్థను ప్రవేశపెట్టాలని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ నేడిక్కడ గోష్ఠిలో మాట్లాడుతూ గట్టిగా వాదించారు.

జూన్ 18 న ఇక్కడ ప్రారంభం అవుతున్న కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి సమావేశం, ఎన్నికలకు సంబంధించిన విషయాలను చర్చించి, ఎన్నికల ప్రణాళిక తాలూకు ప్రధానాంశాలపై చర్చ జరుపుతుంది. ఒరిస్సా మధ్యంతర ఎన్నికలను, అస్సాంసమస్యను కూడా యీసమావేశం సమీక్షించనుంది.

దేశంలోని వివిధసంస్థలకు వేరువేరు సమయాలలో ఎన్నికలు జరిపే పద్ధతిని కూడా శ్రీ అజయ్‌ఘోష్ ప్రతిఘటించారు.

'ఈ శాశ్వతి ఎన్నికలపద్ధతి' కాంగ్రెసుకు బాగా అనుకూలించిందన్నారు.

డా॥ కృష్ణన్ మృతి

విద్యాశాఖ కార్యదర్శుల సంతాప తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 15: విద్యాశాఖ కార్యదర్శులు, అధికార్ల సమావేశంలో నేడిక్కడ జాతీయ భౌతిక శాస్త్ర ప్రయోగశాల డైరక్టర్ డా॥ కె. ఎస్. కృష్ణన్ మృతిపట్ల తీవ్ర సంతాపం వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేశారు.

డా॥ కృష్ణన్ మృతితో, దేశం ఒక గొప్ప శాస్త్రజ్ఞుడిని, సాంస్కృతిక ప్రతినిధిని కోల్పోయిందని తీర్మానం వెల్లడి చేసింది. డా॥ కృష్ణన్ ఆత్మకు శాంతి కలగాలని సభ్యులు ఒక నిమిషం మౌనం పాటించారు.

కొడుకుతోపాటు ఒకే పరీక్షలో నెగ్గిన గుడ్డి తండ్రి!

అహ్మద్‌నగర్, జూన్ 15: 45 ఏళ్ళ అంధుడు, శ్రీ బి. ఎస్. సుబరి పథకి, అతని కొడుకు, ఈ సంవత్సరం పూనా విశ్వవిద్యాలయం ప్రీ-డిగ్రీ పరీక్షలో ద్వితీయ శ్రేణిలో వుత్తీర్ణులయ్యారు. వారిద్దరూ అహ్మద్‌నగర్ కళాశాల విద్యార్థులు.

శ్రీ సుబర్ణిపథకి 1936 లో మెట్రిక్ పాసయ్యాడు. ఆతర్వాత సుమారు పాతికేళ్ళు ఒక ప్రమాదంలో దృష్టి పోగొట్టుకున్నంత వరకు అతడా పనిలో నే వున్నాడు. క్రిందటి సంవత్సరం కొడుకు కళాశాలలో ప్రవేశించటంతో, ధైర్యం తెచ్చుకుని అతడు కూడా చేరాడు. పరీక్షలో జవాబులు వ్రాయటానికి అతనికి ఒక వ్రాతగానిని పెట్టారు.

పచ్చే ఎన్నికలు

పోటీచేసే ఉద్దేశంలేదని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

సామర్లకోట, జూన్ 14: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి రైలు మీద వెడుతూ నిన్నను ఇక్కడకు వచ్చారు. రైలుపై నుంచి బయటికి వస్తూ శ్రీ సంజీవరెడ్డి ఉత్సాహంగా కనిపించారు. కొన్ని వందలమంది కాంగ్రెసువాగులు రైల్వే ప్లాట్‌ఫారంమీద చేరారు. అధ్యక్షునికి పెక్కు పూలదండలు వేశారు. ఒరిస్సా ఎన్నికల విజయవార్తలు అందరికీ ఉత్సాహం కలిగించాయి. ఆంధ్రలోని కమ్యూనిస్టు కేంద్రాలను కూడా గెలుచుకోవాలనే పట్టుదలను శ్రీ సంజీవరెడ్డి వ్యక్తం చేశారు.

కాకినాడ పార్లమెంటు సీటుకు శ్రీ సంజీవరెడ్డిరంతి పెద్దలు పోటీ చేయాలని అక్కడచేరిన కొందరు సూచించగా తనకు పంజాబునుంచి లోక్‌సభ సీటుకు పోటీచేయా లనిపించిందికాని, వచ్చేఎన్నికలలో అసలు పోటీ చేయరాదనే తుది నిర్ణయానికి తాను వచ్చినట్టు కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు. (స్వ. వి)

లియోపాల్డ్‌విల్లి, జూన్ 15: కాంగోలోని కిషూరాష్ట్రపు రాజధాని బుకావూలో కొండతెగలవారి పోరాటం [illegible] మళ్ళీ మొదలవేసట్లు సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

లియోపాల్డ్‌విల్లి లో వుంటున్న జనరల్ యిందులా అన్యోన్యాయనల కాంగో జాతీయసేనకు చెందిన పెనికులు బాషీ తెగవారినిచాలామందినిఅరెస్టుచేశారట.

కేరళ శాసనసభనుంచి తిరిగి కమ్యూనిస్టుల నిర్గమనం

శ్రీ గోపాలన్ అతినీరసస్థితి

కొట్టాయం, జూన్ 16: లోక్‌సభ కమ్యూనిస్టు పక్షం ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ పరిస్థితి నేడు మరింత క్షీణించింది.

"రక్తంలో దక్కార" చాలా కొరవడినందున శ్రీ గోపాలన్ నేటి ఉదయం రెండుసార్లు శోషవచ్చి పడిపోయి కొద్ది నిముషాలపాటు స్పృహ లేకుండా వున్నారు. వెంటనే ఆక్సిజన్ యిస్తిరిట్ ఉపయోగించి ఆయనకు స్పృహ కలిగేటట్లు చేశాము. శ్రీ గోపాలన్‌ను వైద్యులు పరీక్షిస్తున్నారు. అని ఆయన్ను చూస్తున్న డాక్టరు శ్రీ కె. ఎస్. పాయ్ తెల్పారు.

అమరావతి నిర్వాసితులపట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్దయాత్మకమైన, ఉదాసీన పద్ధతికి నిరసనగా శ్రీ గోపాలన్ ఉపవాసదీక్షకు బూని నేటికి 11 దినాలవుతుంది.

శ్రీ గోపాలన్ కొట్టాయంజిల్లా ఆస్పత్రిలో నిర్బంధంలో వున్నారు.

నిష్క్రమణ

శ్రీ గోపాలన్ నిరాహార దీక్షపై తమ పక్షం ఉపనాయకుడు శ్రీ సి. అచ్యుతమీనన్ తెచ్చిన వాయిదా తీర్మానాన్ని సభాపతి శ్రీ మహమ్మద్ కోయా అనుమతించనందుకు, శ్రీ గోపాలన్ ఉపవాసదీక్షపట్ల కేరళ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరికి నిరసనగా కమ్యూనిస్టు సభ్యులు నేడు రాష్ట్ర శాసనసభనుండి నిష్క్రమించారు.

అమరావతిలోని రైతుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ, కమ్యూనిస్టులు శాసనసభ నివరణ ముందు ప్రదర్శన జరిపారు. తమ పార్టీ నిటి సమావేశంలో పాల్గొనవలసి వచ్చిందని శ్రీ అచ్యుత మీనన్ చెప్పారు.

"అమరావతిలోని నిర్వాసితులకు యిప్పుడు కేటాయించిన భూములు తినవైనవి కొదని శేలితే, వాటికి ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధపడింది. నిర్వాసితులకు స్వేచ్ఛగా రేపను యిచ్చే విషయాన్ని పరిశీలించేందుకు గూడా సిద్ధపడింది. అమరావతిలోని ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం తన కక్షికి పరిమితమైన దర్శనాన్నిటిని తీసుకు పోంగుకు సిద్ధపడింది. ఈ హామీల దృష్ట్యా సానుకూలమైనంతి త్వరలో ఉపవాస దీక్షను విరమించేట్లు శ్రీ గోపాలన్‌కు వచ్చు జెప్పాలి" అని అటవీశాఖామంత్రి శ్రీ పాలోస్ నేడు శాసనసభలో ప్రకటించారు. తరువాత కమ్యూనిస్టులు తెచ్చిన వాయిదా తీర్మానంపై సభాపతి రూలింగ్ యిచ్చారు.

ఈ మూడు దినాలలో కమ్యూనిస్టులు నిష్క్రమించటం రెండవసారి.

"శ్రీ గోపాలన్ ఎందుకు ఉపవాస దీక్షకు బూనింది, సరిగ్గా వారకు తెలియలేదని మంత్రి శ్రీ పాలోస్ అనటం నాకు విభ్రాంతి కల్గించింది. ఈ విషయంలో ప్రభుత్వంయొక్క ఖచ్చితమైన వైఖరిని తెలుసుకోదలచాను" అని కమ్యూనిస్టుపక్షం ఉపనాయకుడు శ్రీ అచ్యుతమీనన్ అన్నారు.

శ్రీ గోపాలన్ ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించినందుకు ఆయన్ను 309 ఐ.పి.సి. సెక్షన్ క్రింద అరెస్టు చేశారని విని మూర్ఛ కిందపడిపోయింది. బిటిన్ ప్రభుత్వంకూడా అనుసరించిన విధానాన్ని రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్నదనికూడా శ్రీ మీనన్ చెప్పారు.

అమరావతిలో ప్రశాంతత

కొట్టాయం, జూన్ 16: అమరావతి పరిస్థితి నేడు ప్రశాంతంగా వుందని పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. సి. ఎన్. మీనన్ తెలియజేశారు. ఆప్రదేశాన్ని సందర్శించిన తరువాత శ్రీ మీనన్ విలేఖరితో మాట్లాడుతూ అనేకవందల మంది రైతులు కూలీలు, స్త్రీలు, పిల్లలు తినడానికి సరియైన తిండి లేక, తాగడానికి మంచి నీరు లేక, వైద్య సదుపాయం లేక, ఉండటానికి యిళ్లు లేక దురవస్థ పాలౌతున్నారని, దీనిపై ఆందోళన జరపడంతో ఆశ్చర్య మేమీ లేదని చెప్పారు.

మంత్రుల చర్చ

త్రివేండ్రం, జూన్ 16: నేడు అసెంబ్లీ సమావేశం పూర్తిఅయిన తిరువాతి రాష్ట్రమంత్రులందరూ సమావేశమయి పరిస్థితిని చర్చించారు.

అజ్ఞాయిషీసంఘ సాధనాలపై గ్రోమికో మెక్డొనాల్డ్ విభేదాలు

జూరిక్ సభ సోమవారంవరకు వాయిదా: విడివిడిగా రాకుమారుల సమాలోచన

జెనీవా, జూన్ 17: లావోస్ మహాసభ సహాధ్యక్షులు శ్రీ గ్రోమికో (రష్యా), శ్రీ మెక్డొనాల్డ్ (బ్రిటన్) నిన్న మధ్యాహ్నం అరగంటసేపు చర్చించికూడా అంతర్జాతీయ యుద్ధవిరమణ సంఘానికి అవసరమైన సాధనసామగ్రి గురించి సమాధానానికి రాలేకపోయినారని బ్రిటిష్ ప్రతినిధివర్గానికి చెందిన ఒకరన్నారు.

లావోస్ మిశ్రమప్రభుత్వం నెలకొల్పేందుకై జూరిక్‌లో లావోషియన్ అధినాయకులు సోమవారంలోగా సమావేశమయ్యే అవకాశంలేదని జూరిక్ నుంచి వార్త చేరింది.

మితవాదపక్షానికి చెందిన లావోస్ ప్రధాని బౌన్‌ఓమ్ రాకుమారుడు, తటస్థవిధానవర్గనాయకుడు సౌవన్న ఫౌమా రాకుమారుని నిన్న సాయంకాలం జూరిక్‌లో తలవని తలంపుగా కలుసుకొన్నారు.

కెనడావిదేశాంగమంత్రి శ్రీ హోవార్డ్ గ్రీన్ మొన్నటి లావోస్ మహాసభలో సూచించినట్లు అజ్ఞాయిషీ సంఘానికి మూడు హెలికాప్టర్లు, మూడు చిన్న విమానాలు సమకూర్చడానికి శ్రీ మెక్డొనాల్డ్ సుముఖంగావున్నారు. కాని శ్రీ గ్రోమికో అందుకు యింకా అంగీకరించలేదని బ్రిటిష్ ప్రతినిధి అన్నారు.

రష్యా ప్రతినిధి కథనం

గ్రోమికో - మెక్డొనాల్డ్ చర్చల అనంతరం సోవియెట్ ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ లావోస్ మహాసభ సర్వప్రతినిధి సమావేశాలు వచ్చేవారం కూడా కొనసాగించబడగల వన్నారు.

శ్రీ గ్రోమికో కనీసం రంగాడు మాస్కో వెళ్ళగలరని, ఆయన స్థానంలో శ్రీ పుష్కిన్ సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడుగా వ్యవహరించ గలరని తెలియజేశారు.

గ్రోమికో - మెక్డొనాల్డ్ చర్చల ధోరణిపై ఆయన ఎట్టివాఖ్య చెయ్యలేదు.

లావోషియన్ అధినాయకసభ ముందు విడివిడిగా చర్చ జరిగేసూచన

జూరిక్, జూన్ 17: లావోస్‌లో మిశ్రమ మంత్రివర్గం నిర్మించడానికై నేడిక్కడ ప్రారంభం కానున్న లావోషియన్ అధినాయక త్రయ సమావేశం సోమవారం లోగా ఆరంభం కాబోదని ఒక అధికార వర్గం ద్వారా తెలియవచ్చింది.

అయితే మిస్టర్లు రాకుమారులు ఈ లోగా విడివిడిగా సమాలోచనలు జరపగల రనుకొంటున్నారు.

మితవాద పక్షానికి చెందిన ప్రధాని బౌన్ ఓమ్ రాకుమారుడు నిన్న సాయంకాలమిక్కడ తటస్థవిధాన వర్గనాయకుడు సౌవన్నా ఫౌమా రాకుమారుని ఆయన బసచేసి వున్న హోటలులో తలవని తలంపుగా కలుసుకొన్నారు.

ఈ సమావేశానంతరం లావోస్ రక్షణమంత్రి ఫౌమిసౌవన్ విలేఖరులతో ముచ్చటిస్తూ తానూ, బౌన్‌ఓమ్ పథెట్ లావోస్ నాయకుడు సౌఫువాంగ్‌ను కలివారంనాడు కలుసుకొనబోతున్నామన్నారు.

ఈ సంప్రదింపులు ఒక రాజకీయ దారి యగలవనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

లావోస్‌లో యుద్ధవిరమణ, లావోస్ తటస్థత రక్షణ, అఖిలపక్ష ప్రభుత్వ నిర్మాణం చర్చనీయాంశాలన్నారు.

నూతన ప్రభుత్వ స్వరూపం

పారిస్, జూన్ 17: లావోస్ తటస్థ విధానవర్గనాయకుడు సౌవన్న ఫౌమా రాకుమారుడు స్వతంత్రవార్తా పత్రిక "లెమాండ్" విలేఖరితో జరిపినగోష్ఠిలో చతుర్దశ రాజ్యమహాసభ, మూడు విభిన్న రాజకీయ ధోరణులు సమాధాన పడితేతప్ప విఫలం కాగలదని హెచ్చరించారు.

జూరిన్ సమావేశంలో కంబోడియా రాజ్యాధినేత నరోత్తమ సిహనోక్ కూడా పాల్గొని ఆ లావోషియన్ అధినాయకులమధ్య రాజీకి ప్రయత్నించగలరని ఆయన సూచించారు.

లావోస్ నూతన ప్రభుత్వంలో పాశ్చాత్యరాజ్యాల అభిమానులకు స్థానం వుండగలదని, శ్రీ బౌన్ ఓమ్ కూడా వుండగలరుకాని ప్రధానిమాత్రం ఆయన కొజాలరని, తాను ప్రధానిగా వుండనని ఏ ప్రభుత్వాన్నీ పథెట్ లావో అంగీకరించదని తెలియజేశారు, సైనికాధిపతులకు కొత్తప్రభుత్వంలో స్థానం వుండరాదంటూ సైనికులు రాజకీయాలలో వేలు పెట్టరాదని చెప్పారు.

లావోస్‌లోని మూడు ప్రధాన రాజకీయపక్షాలకు కొత్తమంత్రి వర్గంలో వుండదగు ప్రాతినిధ్యం సంప్రతింపుల ద్వారా పరిష్కరించదగు నన్నారు.

ప్రస్తుతపు పార్లమెంటును రద్దుచేసిన మీదట సాధారణ ఎన్నికలను కొత్త ప్రభుత్వం నిర్వహించగలదన్నారు.

అజ్ఞాయిషీ సంఘం విధులు

ఫ్రెంచి ప్రతినిధి వివరణ

జెనీవా, జూన్ 16: నేడిక్కడ చతుర్దశరాజ్య మహాసభలో ఫ్రెంచి ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ జీన్ సావెల్ ప్రసంగిస్తూ అజ్ఞాయిషీ సంఘానికి విధానాలను నిర్వచిస్తూ, వాటి నిర్వహణకు సాధన సంపత్తి అందజేయాలని కోరారు.

ఈమహాసభ లావోస్ విషయాలపై సర్వాధిపత్యం వహించ రాదన్నారు. లావోస్‌ను ఇటీవలచేరిన విదేశీ సైనికులు, సైనికసామగ్రి ఉపసంహరించబడేంగుకు అజ్ఞాయిషీ సంఘం గట్టి చర్య తీసుకోవాలన్నారు.

సోమవారంవాడు తిరిగి చర్చలు కొనసాగుతవి.

లావోస్‌లో జరుగుతున్న లావోస్ శాంతిసాధన సమావేశంనుంచి మితవాద పక్ష ప్రభుత్వ ప్రతినిధి శ్రీ సింగ్ 'వాకౌట్' జరిపినట్లు న్యూచైనా వార్త సంస్థ ప్రకటించింది.

లావోస్‌లోని వివిధ కేంద్రాలపై కంట్రోలు వహించడానికి అజ్ఞాయిషీ సంఘం ఉపక్రమించాలని తనుచేసిన ప్రతిపాదనను వామపక్షంవారు త్రోసిపుచ్చడంతోటే మితవాదపక్ష ప్రతినిధి శ్రీ సింగ్ సభనుంచి వెళ్ళిపోయారు.

లావోస్‌లో తిరిగి పోమవారంవాడు చర్చలు జరుగగలవు.

లావోషియన్ అధినాయకసభ

త్రివర్గసంఘ అజమాయిషీ

రష్యా ప్రతిపాదన ఎందుకూ కొరగానిదని బ్రిటిష్ విదేశాంగమంత్రి ప్రకటన

మసాచుసెట్స్, జూన్ 15: త్రివర్గసంఘం అజమాయిషీలో అంతర్జాతీయ వ్యవహారాల నిర్వహణ జరగాలని సోవియట్ రష్యా ప్రతిపాదించిన సూత్రం ఎందుకూ కొరగానిదని బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోం నేడు అన్నారు.

హార్వర్డ్ విశ్వవిద్యాలయ గౌరవ బిరుదం స్వీకరించిన తరువాత ప్రసంగిస్తూ శ్రీ హోం రష్యా ప్రతిపాదించిన సూత్రం ఐక్యరాజ్యసమితినే బ్రద్దలు చేయగలదని అన్నారు. అభివృద్ధి నిరోధకమైన రష్యా ప్రతిపాదనను ఓడించటానికి అన్నివేళలా ఐక్యం కావాలని ఆయన అభ్యర్థించారు. ఈ ప్రతిపాదనపై పట్టుబట్టటంద్వారా రష్యా అంతర్జాతీయ జీవితంలోకి తన వీటోను చొప్పించటానికి ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. శ్రీ కృశ్చేవ్ ప్రపంచాన్ని పాశ్చాత్యులు, కమ్యూనిస్టు ప్రపంచం, తటస్థకూటమి అనే మూడుభాగాలుగా విభజించాలని మూనవులను కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు వ్యతిరేకులు అనే రెండువర్గాలుగా విడగొట్టాలనే ప్రయత్నిస్తున్నట్లు ఆయన అన్నారు. అణుశస్త్రాలవల్ల పెద్ద యుద్ధం జరిగే అవకాశాలు నశిస్తే మార్క్సిస్టు సిద్ధాంతంవల్ల ప్రజలు నిర్మాణాత్మకమైన శాంతికి సోచుకోలేకపోతున్నారని శ్రీ హోం అన్నారు.

రష్యా హెచ్చరిక

జెనీవా, జూన్ 15: అంతర్జాతీయ వ్యవహారాలు త్రివర్గసంఘ అజమాయిషీలో నిర్వహింపబడాలని తాము ప్రతిపాదించిన సూత్రాన్ని అమెరికా ఆపరాగా తీసుకొని ప్రయోజనం పొందాలని ఆశించేరోజు ఆసన్నమైనా లేదని రష్యా నేడు హెచ్చరించింది.

అణుశక్తి పాటుపరీక్షల నిషేధం విషయంలో త్రివర్గసంఘం అధ్యక్షత వహించాలనే రష్యా ప్రతిపాదనపై పాశ్చాత్యులు చేసిన సవరణలకు సమాధానమిస్తూ జెనీవాసభలో రష్యా ప్రతినిధి శ్రీ సెమ్యాన్ట్సరాస్కిన్ అమెరికా తుదిహెచ్చరిక చేయటానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు.

పాశ్చాత్యుల సంధి ముసాయిదాను రష్యా అంగీకరించని పక్షంలో అమెరికా అణుప్రయోగాలు ప్రారంభిస్తుందనే ఈతుది హెచ్చరిక అని ఆయన అన్నారు.

ఇజ్రేల్ పార్లమెంటు రద్దు: ఆగస్టులో మళ్ళీ ఎన్నికలు

జెరూసలేమ్, జూన్ 15: ఇజ్రేల్ పార్లమెంటు నిన్న రద్దు చేయబడింది. ఆగస్టు 15-న పార్లమెంటుకు మళ్ళీ ఎన్నికలు జరుగుతాయి.

యాదగిరి వచ్చే యాత్రికులపై పన్ను

అసమంజసమని ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 15: నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా యాదగిరి క్షేత్ర పంచాయితీ పరిహద్దులోకి వచ్చే యాత్రికులపై పెద్దవారికి పైతలకు ఒక అణా చొప్పున, 8-12 ఏండ్లకు లోబడిన పిల్లలపై అర్ధణా యాత్రిక సుంకము విధించ పంచాయతీవారు నిర్ణయించడము అసమంజసమని శ్రీ ఎ. వి. రామకృష్ణయ్య వ్రాస్తున్నారు.

ఈ పన్ను విధించే సంకల్పాన్ని గ్రామ పంచాయితీ అధ్యక్షులు తెలుపుతూ జూన్ 18 వ తేదీలోగా ఆక్షేపణలు తెలుపుకునేవారు తెలుపుకోవచ్చునన్నారు. టోలుటాక్సు రద్దు చేయుటవల్ల పిటా పంచాయితీకి రూ. 2 వేలు నష్టము వస్తోందని యాత్రికులకు మంచి నీటి, మురుగుదొడ్డు సౌకర్యాలు వగైరా సంఖ్యాలు చేయవలసివున్నదని, ఇందుకు రూ. 5 లక్షలు, అంచనా వేయబడిందని, అందువల్ల యాత్రికులనుంచి ఈ ఈ పన్ను వసూలు అవసరమయిందని పంచాయితీ అధ్యక్షులు తెలుపుతున్నారు.

గ్రంథాలయోద్యమం ఆవశ్యకత

శ్రీ కాశేశ్వరరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 16: దేశాభివృద్ధిలో గ్రంథాలయోద్యమం నిర్వహించే ప్రముఖపాత్రను వివరిస్తూ, నిర్బంధ ప్రాథమిక విద్యవలెనే యిది కూడా అత్యంత ముఖ్యమయినదని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ ఎ. కాశేశ్వరరావు నొక్కివక్కాణించారు.

శ్రీ కాశేశ్వరరావు వి. వి. హైస్కూలులో నేటిసాయంత్రం లైబ్రరీ సెస్సులో పరిశీలకేట్ కోర్సుకు ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ కృషిని ప్రశంసిస్తూ, ఈఉద్యమాన్ని నడిపి, రాజకీయ చైతన్యాన్ని కలిగించిన పెద్దలకు జోహార్లర్పించారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ దండీ నీర నివేదిక చదివారు.

ప్రభుత్వోద్యోగులకు ఇంటిఅద్దెభత్యం

హైదరాబాద్, జూన్ 16: 1958 నవంబర్ 1 వ తేదీకి ముందు ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న ఉద్యోగులందరికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటి అద్దె అలవెన్సు పథకాన్ని మంజూరుచేసింది. శాశ్వత ప్రాతిపదికపై 1959 అక్టోబర్ 1 నుంచి యీ పథకం అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. 1958 నవంబర్ 1 కి ముందు ప్రభుత్వోద్యోగంలో ఉన్న వారందరు యీ భత్యం తీసుకోటానికి అర్హులని గూడా ప్రభుత్వం పేర్కొన్నది.

ఈ హౌస్ రెంట్ అలవెన్సును మొదట్లో 1959 సెప్టెంబరు 30 వరకు ప్రభుత్వం మంజూరు చేసింది. దానిని యింకా పొడిగించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తూ వచ్చింది. ప్రభుత్వోద్యోగులందరూ కొత్త వేతన ప్రమాణాలను కోరుకుంటూరనీ కాబట్టి కొత్తఅలవెన్సులు, భత్యాలు వారికి వర్తిస్తాయనీ, యీ హౌస్ రెంట్ అలవెన్సు తీసుకోటానికి ఎవరూ అర్హులుకారనీ అప్పట్లో భావించారు.

ఇళ్లి అద్దె అలవెన్సును పొందదగిన వ్యక్తులు చాలామంది ఉన్నారని తెలియజేయబడింది. అయితే ఆమోదం లేకపోవడంవల్ల వారు ఆ అలవెన్సుకు అర్హులయినప్పటికీ, దానిని పొందలేకపోతున్నారు. ఉదాహరణకు కొత్త స్కేళ్లు పొందకుండా పాత స్కేళ్లలోనే కొనసాగిస్తున్న ఆంధ్రప్రాంతంలోని ఉద్యోగులు ఈ ఇళ్ళ అద్దె అలవెన్సును పొందడానికి అర్హులు. అదే విధంగా లభధాయకంగా వున్న హైదరాబాదు స్కేళ్లను పొందుతున్న తెలంగాణా ఉద్యోగులుకూడా దీని కర్హులు. అయితేఆమోదం లేకపోవడం మూలంగా వీరందరూ ఆ అలవెన్సును పొందలేకపోతున్నారు.

విశాఖ, శ్రీకాకుళం, రాజమండ్రి మొదలయిన పురపాలకసంఘాలలోను, జంటనగరాలలోను నెలకు రూ 40 కన్న తక్కువజీతాన్ని పుచ్చుకొనే ప్రభుత్వోద్యోగులు నెలకు రూ 5 చొప్పున ఇంటిఅద్దె అలవెన్సును పొందుతారు.

జిల్లా కోళ్ళ పెంపకం కేంద్రం (చిత్తూరు, కడప) ఇంజినీరింగు కళాశాల (కాకినాడ, అనంతపురం) సెంట్రల్ జైలు (రాజమండ్రి) హైవేస్ సూపర్‌వైజర్ కార్యాలయం (దొండులూరు, ఏలూరు) మొదలయిన శాఖలలో పని చేసే ప్రభుత్వోద్యోగులకు (వారిజీతం నెలకు రూ 40-80 మధ్యలో వుండాలి) నెలకు రూ 7 చొప్పున అలవెన్సు ఇస్తారు. నెలకు రూ 80 లపైనా రూ 100 లకు తక్కువజీతమున్న ప్రభుత్వోద్యోగులకు నెలకు రూ 9 మంజూరు చేస్తారు. రూ 100 కు పైబడి రూ 150 కు తక్కువవున్న ఉద్యోగులకు రు 12 లు యిస్తారు.

ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెస్ సభ్యుల ప్రవర్తనపై విచారణ

ఐదుగురితో సంఘం ఏర్పాటుకు విజయానంద్‌కు అధికారం

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రత్యేక సమావేశం నిర్ణయం

కటక్, జూన్ 16: ఒరిస్సాలోని మధ్యంతర ఎన్నికలను పునర్విమర్శించి, పార్టీ భవిష్యత్ కార్యక్రమాన్ని నిశ్చయించటానికి ఉత్కళప్రదేశ్ కాంగ్రెసు సంఘం నేటి

విశాఖ రేవులో కార్మికుల సమ్మె

బోర్డు ఏర్పాటుకు అసంతృప్తి

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, జూన్ 16: విశాఖపట్టణం రేవులో నిన్న సాయంకాలం రేవు కార్మికుల బోర్డుకు ప్రారంభోత్సవం జరగడంతో నేటి ఉదయం ఒకరు మినహా రేవులోని కార్మికులందరూ పనులకు గైర్హాజరైనారు.

రేవు నిర్వహణాధికారి శ్రీ ఓ. ఆర్. రెడ్డి కార్మికులబోర్డుకు ప్రారంభోత్సవము చేశారు. ప్రారంభోత్సవ సమయంలోనే చాలామంది కార్మికులు ఈ బోర్డువలన ప్రయోజనాలను గురించి తమ అనుమానాలను వ్యక్తం చేశారు. ఒక సందర్భంలో సమావేశం వాయిదా వేయడం అవసరం కాగలదా అనిపించింది.

శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ ఈ బోర్డు పని చేయడంలో కార్మికులు ఏవైనా చిక్కులను ఎదుర్కొన్నప్పుడు, విశాఖ రేవులోని ప్రత్యేక పరిస్థితులనుబట్టి బోర్డు నిబంధనలు, మరతులు వగైరాల మార్పును కోరే స్వేచ్ఛను కార్మికులు కలిగివున్నారని చెప్పారు.

యజమానులకు, కార్మికులకు మధ్య శాంతి ఒడంబడిక జరిగిన పిమ్మట కార్మికులు ఇలా ఇక్కడ సమ్మె చేయడము నేటి ఇది ఇరవయ్యోదఫా.

శ్రీ పులిపాటికి షష్టిపూర్తి సన్మానం

తెనాలి, జూన్ 5: సుప్రసిద్ధ కవులు శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు షష్టిపూర్తి సన్మానానికి డాక్టరు చంద్రమౌళి సత్యనారాయణరావు అధ్యక్షతన ఇక్కడ ఒక ఆహ్వానసంఘం ఏర్పడింది. జూలై 1 వ తేదీన ఈ సన్మానం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



అతి త్వరగా 'స్టార్ట్'

మీరు "సెల్ఫ్ స్టార్టర్" గల యెన్నో మార్లు ఉపయోగించినా కూడా, మీరు వాడే సిల్వర్ ఎక్సైడ్ యెల్లప్పుడూ బరువు లాగుతుంది. మీ సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ యొక్క శక్తి ఉపయోగించేటప్పుడు అధిక కాలము మరగల ప్రత్యేక మైక్రోఫోరస్ ప్లాస్టిక్ బోర్డ్ సెపరేటర్లు, త్వరగా అరగని సీసపు అలాయ్ ప్లేట్లు కలిసి తయారైంది.

ఇదా విశేషమేమంటే—

కొనుటకు విలంగాని, ఆమూతాల తిట్టుకోగల బలమైన రబ్బరు కంటెయినరుగలదు.

అడిగి తీసికోండి

సిల్వర్ ఎక్సైడ్

మీగతవి అగినా ఇది పాగిపోతూంటుంది.

క్లారిక్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రాలకు ప్రధాన ఏజంట్లు: జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2. బ్రాంచీలు: కోయంబతూరు, బెంగుళూరు, సికింద్రాబాదు.

పిల్లలకోసం డబ్బు వెనకెయ్యడం మరీ ఇప్పటినించేనా అని ఎప్పుడూ అనుకోకండి

అమ్మాయి పెద్దవాడవుతున్నాడు. పెద్దరదువులు రదివింది వృద్ధికి శేవాలి. అమ్మాయి ఎదుగుతోంది. శుభాన్నేవరికి నుంచి సంబంధంచూసి పెళ్లి శెయ్యాలి. వీటన్నిటికీ డబ్బు వెనకెయ్యాలి. అప్పటినించీ ఆరంభించాలి. ప్రతి నెలా విధాయకంగా అదా శెయ్యాలి.

అవును ఇవాళే ఆరంభించండి. ఇందుకు మాధ్యాంకులో రికరింగ్ డిపాజిట్ స్కీము ఒక పాదవం. లేదా సేవింగ్స్ ఎక్కవుంట్ వుంది. మీ పిల్లలు మైనర్లయినా వారిపేర పెట్టవచ్చు. లేదా స్పెషల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు తీసుకోవచ్చు.

శాంతుకి సంబంధించిన పూర్తివివరాలు మీకు దగ్గర్లోవున్న ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు బ్రాంచీలో అడిగితే అన్నీ తెలియచెబుతారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

కేంద్ర కార్యాలయం, మద్రాసు

ఎం. వీటీ. ముత్తయ్య చైర్మన్ ఎ. ఎ. దొరైకన్నుస్వామి జనరల్ మేనేజర్

JWT/IOB-1398

ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలు:

బహుశాఖ సాధక పాఠశాలల పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 15: ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతాల్లో 1961 మార్చిలో జరిగిన హయ్యర్ సెకండరీ మల్టీ పర్పస్ స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ పరీక్షకు హాజరై గెలుపొందినవారి నెంబర్లు తాత్కాలిక జాబితా ఇది. విశ్వవిద్యాలయాల ధృవీకరణకు లోబడి, ఈ కింది నెంబర్లవారు 1961—62 లోను, ఆ తర్వాత సంవత్సరాలలోను ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యాభ్యాసానికి చేరవచ్చు. కోర్సులో చేర్చుకున్న ఏడాది మార్చి 1 వ తేదీకి 16 సంవత్సరాలు వయస్సు పూర్తికాని విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యాభ్యాసానికి చేరడానికి అర్హులుకారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతం

పూర్తి పరీక్ష

15 16 24 25 37 38 49 50 52 57 62 64 78 80 87 88 89 93 105 09 12 13 14 24 30 37 38 41 45 48 49 53 56 57 58 61 66 67 89 90 91 94 99 200 01 03 04 06 09 10 12 13 16 17 21 23 24 26 30 34 46 54 57 67 72 74 80 89 96 97 305 07 15 21 26 31 41 42 45 46 50 51 52 58 63 64 66 90 401 34 44 58 59 64 69 74 77 80 84 504 10 15 21 23 27 33 36 39 40 42 43 45 53 55 56 67 71 80 87 89 97 600 02 04 05 06 09 16 18 20 21 22 23 29 35 36 37 38 41 47 48 49 57 58 59 60 64 65 66 67 77 81 91 94 701 09 10 11 12 25 38 47 48 52 55 65 66 70 71 73 78 81 86 90 91 92 94 98 802 04 06 08 09 11 15 17 18 19 25 29 31 40 42 50 51 54 59 61 63 70 71 73 74 79 82 86 87 88 89 92 93 97 98 900 03 16 17 20.

1074 82 83 85 87 93 1109 11 22 30 31 33 83 87 95 97 1227 31 37 41 49 50 51 53 57 59 69 76 80 81 89 90 97 1300 03 12 21 32 34 35 39 53 55 59 61 71 74 77 95 1408 09 11 12 16 26 33 36 38 39 41 45 53 56 57 59 62.

2422 28 31 95.

ఈ క్రింది నెంబర్లవారు గ్రూపు పద్ధతికి క్రింద పరీక్ష పూర్తిచేశారు:—

302 573 74 76 79.

1247 52 79 82 1319 50.

2359 73 78 79 81 82 84 2411 16 19 20 32 36 37 86 88 89 92 2508.

1962—63 లో హయ్యరు కోర్సులో చేరడానికి అర్హమైన నెంబర్లు, ఇవి:

45 58 65 118 40 44 46 47 54 59 60 79 88 93 95 97 98 202 08 14 18 19 22 31 32 87 95 304 22 23 37 48 54 65 91 92 400 38 39 70 98 530 37 38 44 54 99 614 15 19 25 46 62 78 83 84 700 06 07 28 34 39 43 54 56 57 60 62 74 75 83 801 03 12 14 16 39 43 95 99 901 06.

1086 92 99 1128 44 54 56 66 73 75 77 80 85 86 89 1202 03 06 07 15 34 38 63 64 67 83 92 1313 24 31 37 57 60 62 65 66 68 72 75 80 1413 15 21 27 35 37 58.

ఈ కింది నెంబర్లు, గ్రూపు పద్ధతిని పరీక్ష పూర్తిచేసినవి. కాని 1962—63 మాత్రమే ఉన్నత విద్యా కోర్సులలో చేరడానికి అర్హులు: 2375 80 94 2505.

ఈ కింది నెంబర్లు 1963—64 లో హైకోర్సులలో చేరవచ్చు:—

26 43 91 101 10 52 80 207 15 45 60 338 60 420 43 502 607 10 52 96 97 98 702 08 13 15 19 84 79 99 810 21 24 49 94 902 13.

1073 76 88 89 90 95 1126 53 58 61 63 67 70 74 94 1201 16 26 36 43 65 73 1364 70 78 79 1417.

155 (గ్రూపు పద్ధతిని. గెలుపు).

ఈ కింది నెంబర్లు 1964—65 లో మాత్రమే హయ్యర్ కోర్సులలో చేరవచ్చు.

247 248 293.

1119 59 62 71.

పార్టు 1 లో గెలుపు

21 82 97 99 129 31 36 42 85 205 28 38 51 99 386 93 531 69 679 776 823 75 90 907 09 10 12 14 18.

1155 65 68 79 90 98 1208 12 58 60 68 1329 47 51 56 1418 30.

2370 71 77 2414 83.

పార్టు 2 లో గెలుపు (ఇంగ్లీషు)

28 31 66 69 106 15 20 28 33 39 50 63 69 72 236 64 71 85 94 301 8 12 17 19 20 25 27 44 49 61 69 72 99 449 52 61 73 83 534 64 85 86 601 11 13 33 51 53 61 72 86 89 93 732 36 49 63 832 33 34 35 36 96 904.

1071 80 96 97 1103 32 36 40 45 50 1220 32 42 48 72 74 75 85 86 98 1304 05 17 18 30 45 1401 07 19 34 40 46 49 50 51 52 60 63.

2389 96 97 98 2405 07 09 21 39 82 84 90 2509.

పార్టు 3 లో గెలుపు (హిందీ)

1 2 3 4 5 6 7 9 14 17 18 19 20 23 27 28 29 31 32 34 35 39 40 41 44 47 48 51 53 54 55 59 61 66 67 68 69 71 73 74 76 77 79 81 82 83 84 85 86 90 92 94 95 96 97 98 99 102 03 04 65 68 69 70 72 73 76 82 87 92 96 205 20 25 27 28 29 33 35 36 37 38 39 41 42 44 49 50 51 52 53 55 56 58 59 62 63 64 66 68 70 71 73 75 76 77 78 79 81 82 83 84 85 86 88 90 91 92 94 98 99 300 76 78 80 83 84 85 86 87 88 99 403 05 06 08 10 12 13 14 16 21 22 23 25 26 27 30 31 32 36 37 41 42 45 46 47 49 50 51 52 53 54 56 60 61 65 66 67 68 71 72 73 75 76 78 82 83 86 512 16 24 50 59 64 65 82 84 85 86 88 93 95 96 611 12 17 24 31 33 34 40 76 82 85 86 87 89 92 93 703 05 14 16 18 20 21 27 29 30 31 32 33 36 37 40 41 44 45 49 50 53 58 59 63 67 68 69 72 76 77 80 82 84 85 87 88 95 99 800 07 13 23 26 27 36 37 47 53 64 69 75 76 78 81 83 84 90 91 96 904 05 09 11 14 18 19.

1069 70 71 75 77 78 79 80 81 84 94 96 97 98 1103 05 07 08 10 14 15 16 17 18 21 25 27 29 40 42 43 45 48 50 51 52 55 57 64 68 79 82 84 88 93 96 98 1210 11 12 19 21 30 32 39 40 42 44 45 46 54 62 68 70 1307 08 09 10 14 16 17 22 27 28 29 30 38 41 42 43 44 46 47 51 52 54 56 58 63 67 69 73 76 81 82 83 84 86 87 88 91 92 96 97 98 99 1400 10 14 18 19 20 22 23 24 25 28 29 30 31 32 34 40 44 49 50 51 52 54 55 60 63.

2403 18 80.

చేయరాని పనులు చేశారనే అనుమానంతో ఈ కింది నెంబర్ల ఫలితాలు నిలుపు చేశారు:—

428 35 924 నుంచి 1068 1112 1113 1323 2440 నుంచి 2479 మరియు 2497.

అవసరమైన సమాచారం లేక కింది నెంబర్ల ఫలితాలు నిలుపుచేశారు:—

261 389 440 626 632 751 845 855 856 857 908.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతం

పూర్తి పరీక్ష

1469 1508 31 32 36 44 45 50 51 52 53 55 72 77 78 97 1607 33 40 45 65 69 74 79 83 93 1701 17 44 58 62 63 65 75 76 77 79 80 83 95 96 97 99 1801 02 03 07 08 10 39 81 86 91 1904 05 07 09 11 14 17 18 20 21 26 30 31 34 35 37 47 61 66 85 95 97 98 99 2000 01 16 31 34 36 38 39 40 43 44 47 66 69 75 81 87 94 2102 12 14 21 24 33 37 40 42 43 44 45 46 49 51 53 54 56 58 59 61 62 66 69 72 75 76 78 79 88 96 98 99 2207 11 13 15 17 21 29 30 31 35 36 37 38 39 40 41 42 43 45 46 47 48 49 51 58 73 78 83 85 97 98 2302 03 04 05 07 08 09 10 11 12 15 17 19 22 25 27 28 34 35 39 40 41 42 44 48 49 50 52.

ఈ కింది నెంబర్లు గ్రూపుపద్ధతిని పరీక్ష పూర్తి చేసినవి కాని 1964.

2517 18 20 21 31 33 35 44 45 47 49 50.

ఈ కింది నెంబర్లు 1962—63 లో హైయర్ కోర్సులలో ప్రవేశార్హమైనవి:—

1470 73 80 1500 12 40 68 79 1617 46 60 64 67 81 1742 43 47 64 67 71 74 98 1838 43 44 57 59 67 1902 13 22 40 69 71.

2049 57 67 84 86 90 97 2104 6 8 15 16 36 41 48 64 65 87 89 2214 50 59 92 2301 20 26 29 36 51.

ఈ కింది నెంబర్లు 1963—64 లో హైయర్ కోర్సులలో ప్రవేశార్హమైనవి:

1497 1541 81 82 83 1602 12 24 71 1740 1800 54.

2147 2192 2232 2294 2306 13 46.

ఈ కింది నెంబర్లు 1964—65 లో హైయ్యర్ కోర్సులలో ప్రవేశార్హమైనవి: 1518, 1627.

పార్టు 1 లో గెలుపు

1468 71 74 75 76 81 87 1505 10 35 42 70 71 73 84 89 90 91 93 96 99 1606 9 10 11 16 26 36 42 56 57 61 66 73 84 91 98 99 1715 24 26 29 31 38 46 48 49 53 56 69 72 82 1806 9 17 26 31 32 53 58 78 82 85 1906 8 15 16 29 32 42 49 62 64 92 96.

2013 14 33 41 58 64 70 79 2116 35 39 55 71 84 93 2256 2321 33 37 2522 46

పార్టు 2 లో గెలుపు (ఇంగ్లీషు)

1504 22 23 25 29 47 1786 1824 1944.

2045 98 2120 2203 5 9 18 24 27 34 61 63 70 89 95 99 2330.

పార్టు 3 లో గెలుపు (హిందీ)

1467 68 71 72 77 78 79 81 82 83 84 85 86 87 91 92 94 96 98 99 1501 2 3 4 5 6 7 9 10 11 13 15 17 19 20 21 22 23 24 25 26 27 28 29 30 33 34 35 38 39 42 43 46 47 48 49 54 56 57 61 62 64 65 66 67 69 70 73 74 75 76 80 84 85 88 89 90 91 92 93 94 95 96 98 99 1600 1 3 4 6 9 10 11 16 18 19 20 21 22 26 73 75 76 77 78 80 82 84 85 86 87 89 90 91 92 94 95 96 1741 45 46 48 49 50 51 53 54 56 59 61 66 69 70 81 82 84 85 86 87 88 89 90 91 92 93 94 1804 5 6 9 11 12 13 14 16 17 18 19 20 24 25 29 30 31 32 33 36 37 40 41 42 45 46 48 49 50 51 52 53 55 56 63 97 98 99 1900 3 6 8 10 12 15 16 19 23 24 25 27 28 29 32 36 38 39 41 42 43 45 46 48 49 51 52 53 54 55 57 58 59 60 62 63 64 65 67 68 70 72 73 75 76 81 82 84 86 88 89 90 92 93 94 96.

2002 5 12 13 14 15 17 19 21 22 23 24 25 26 27 28 29 30 32 33 35 37 41 45 46 50 51 52 53 54 56 58 59 60 62 63 64 65 68 70 71 72 73 74 77 78 79 80 82 83 85 91 92 93 95 98 2100 1 3 7 9 10 16 18 19 20 23 25 26 27 30 35 52 55 57 60 67 68 73 74 77 82 84 85 90 91 93 97 2255 56 61 62 63 64 65 69 74 76 77 79 80 82 87 88 89 90 91 93 95 96 99 2300 14 16 18 21 23 24 30 31 32 33 37 38 43 45 53 2537 59.

అవసరమైన సమాచారంలేక కింది నెంబర్ల ఫలితాలు నిలుపు చేశారు.

1655 1752 55 57 1862 1991 2003 4 10 11 2131 50 63 80 83 2244 53.

రేడియో ఇంజనీరింగు కోర్సు

ప్రభుత్వ సర్టిఫికేటు (I.S.L.C.) కోర్సునకు శిక్షణ యివ్వబడును. స్టేట్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖ, రైల్వేలు, సివిల్ ఏవియేషన్ & యితర ప్రభుత్వ శాఖలయందు గొప్ప ప్రాస్పెక్టులతో గూడిన ఉద్యోగములు. ఒక సంవత్సరమునకు వృధా కాకుండా ప్యాసు కాని H. S. L. C. విద్యార్థులు గూడ ప్రయోజనకరమైన మా కోర్సులలో పాల్గొనవచ్చును. 50 నయా పైసలు పంపి ప్రాస్పెక్టస్ పొందండి. ఫోను: 86113.

వి. ఎస్. రాజగోపాలన్స్ రేడియో ఇన్‌స్టిట్యూట్

(ప్రభుత్వము గుర్తించినది — స్థాపితం: 1938.)

స్కిన్నర్ లేన్, మౌంట్ రోడ్, మద్రాసు-2, (స్పెన్సర్ వద్ద)

ఏలూరులో రెండురోజులు నీటిసప్లయి పూర్తిగా బంద్

పంపుల చెరువుల్లో పడపోత ఏర్పాట్లు పనిచేయని ఫలితం

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జూన్ 14: ఏలూరులో తలపనితీలంపుగా 11, 12 తేదీలలో మంచి నీటిసప్లయి పూర్తిగా నిలిచిపోయింది. పంపుల చెరువుల్లో పడపోత ఏర్పాట్లు సరిగా పనిచేయనందున ఇలా జరిగింది. పంటనే తగిన ఏర్పాట్లు జరిగినందున నిన్న మధ్యాహ్నంనుంచి తిరిగి నీటి సప్లయి చాలాతక్కువగా ప్రారంభమైంది.

పట్టణంలో నీటిసప్లయికి ప్రధానమైన ఆధారం ఏలూరుకాల్వ. ఆ కాల్వను తెరచినతర్వాత దానిలో నీటిసప్లయి బాగా వున్నా ఇలాజరగడం ఏలూరు పౌరులను ఆశ్చర్యపరచింది.

నిన్న ఉదయం జిల్లాకలెక్టరు శ్రీ వై. ఎం. సర్దారీ ఖాన్ పురపాలక అధ్యక్షులు శ్రీ ఎన్. సూర్యనారాయణ, ఆరోగ్యశాఖాధికారి, తాత్కాలిక కమీషనరు శ్రీ పరసింగరావు ప్రభృతులను సమావేశపరచి చర్చలు కొనసాగించారు. ఏలూరు కాల్వ నీటిని ముందుగా రిజర్వాయర్లలో పడపోయకుండా మురికినీటిని పడపోత చెరువులలో నింపినందున, అవి పనిచేయలేదని అందువల్ల నీటిసప్లయిని నిలిపివేయవలసివచ్చిందని, అయితే పట్టణానికి త్వరగా నీటిని సప్లయిచేయాలనే అభిప్రాయంతో ఇలా చేశారని చెయిర్మన్ ఈసమావేశంలో చెప్పారు. పౌరసమితి తరఫున శ్రీ ఎం. కృష్ణారావు చెరువుల మరమ్మత్తులలో అధికారుల నిర్లక్ష్యంవల్ల నే ఇలాంటిది సంభవించిందన్నారు. ఈ మరమ్మత్తులు జరగనందువే మే నెలకు కావలసిన నీటిని కృష్ణ కాల్వనుంచి నింపలేకపోయారని, అందువల్ల రిజర్వాయర్లలో నీరు కాలీ అయిందని జూన్ కి న కురిసిన వాన కురవకపోతే పౌరులు నీటి సప్లయికి పెద్దగా ఇబ్బందిపడవలసి వచ్చేదని చెప్పారు.

అదీ కాక పట్టణంలో గత ఆరు నెలలుగా ఇంజనీరు, రెండు నెలలుగా కమీషనరు లేడని, వాటరు వర్క్సు ఎలక్ట్రికల్ ఇంజనీరు పదవి ఒకటెన్నర సంవత్సరంనుంచి కాళీగా వుందని, కమీషనర్, ఇంజనీర్‌లో హోదాలు కూడా నిర్వహిస్తున్న ఆరోగ్యశాఖాధికారికి కూడా బదిలీ ఉత్తరువులు అందినవని, అంతవరకు ఆయనస్థానే మరొకరిని నియమించలేదనికూడా శ్రీ కృష్ణారావు వివరించారు.

పంపుల చెరువులు పందర్శించి, అక్కడ వున్న వారందరినీ నీటి సప్లయి కొరత తిరిగి ఏర్పడకుండా జాగ్రత్తగా చూడమని హెచ్చరించారు.

నూనె తీసివేసిన వేరుశనగ పిట్టు

* సమృద్ధిగా నైట్రోజన్ కలిగివున్న మంచి పచ్చి ఎరువు.
* దీనిలో 8% నైట్రోజన్ ఉంటుంది.
* చెరకు, వరి, తదితర పైరులకు శ్రేష్ఠమైనది.
* మాంసకృత్తులు విశేషంగా ఉండటంవల్ల పశువుల ఆహారమునకుగూడా ఉత్తమమైనది.
* ఖరీదు చాల చౌక. * ఈ పిట్టునుకొని వెంటనే ఉపయోగించండి.

మిగతా వివరములకు: అసరరీ సెక్రటరీ,

సౌత్ ఇండియా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్

పోస్టు బాక్సు నెంబరు 1819. మద్రాసు-1.



ఉత్పత్తిచేయువారు:

బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

చూపులందు మంచిది

నడచుటకు మంచిది

మన్నుటలో మంచిది

పరిశుభ్రంగాను, ఆరోగ్యంగాను, వుండండి...

ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం

నహాన్

అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి

టాటా ఉత్పత్తి

Printed and Published for Nageswara Rao states (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad Phone: Madras 2544 &21747 Hyderabad: 5703.